
తానా పత్రిక
TANA
Telugu Association of North America
Volume - 33
Issue - 8
November 2026



Entrepreneur
45TH ANNUAL
FRANCHISE 500
TOP LOW-COST
2024

With 200+ existing locations across the US, Canada & Australia. Find out how rewarding owning an education franchise in your local community can be.



bestbrains
LEARNING CENTERS

TELUGU ASSOCIATION OF NORTH AMERICA

A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID - 36-3060732
26233 Taft RD, Novi, MI 48374

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

Our Mission

"To identify and address social, cultural and educational needs of North American Telugu Community in particular and Telugu people in general"

Volume-33 Issue-8
November 2026

Associate Editor
Naveen Vasireddy (India)
kathanaveen@gmail.com

The opinions expressed in TANA Patrika belong to the individual authors and do not necessarily reflect those of TANA or the Editorial Board.



President
Naren Kodali
703-371-5029; president@tana.org

Executive Vice President
Srinivas Lavu
(770) 329-5642; evp@tana.org

Immediate Past President
Niranjan Srungavarapu
(248) 342-6872; pastpresident@tana.org

Secretary
Sunil Pantra
(248) 469-2349; secretary@tana.org

Treasurer
Venkata (Raja) Kasukurthi
(201) 270-8648; treasurer@tana.oerg

Joint Secretary
Lokesh Konidala
(469) 585-9064; jointsecretary@tana.org

Joint Treasurer
Rajesh Yarlagadda
(919) 523-3028; jointtreasurer@tana.org

Community Services Coordinator
Sai Bollineni
(551) 689-1841; communityservice@tana.org

Cultural Services Coordinator
Saisudha Paladugu
(703) 282-7308; culturalservice@tana.org

Women Services Coordinator
Sohini Ayinala
(678) 720-8423; women@tana.org

Special Projects Coordinator
Nagamalleswara Panchumarthy
(60) 372-41437; specialprojects@tana.org

International Coordinator
Krishna Prasad Sompally
(617) 515-5149; internationalcoordinator@tana.org

Sports Coordinator
Siva Linga Prasad Chava
(240) 821-4255; sportscoordinator@tana.org

Health Services Coordinator
Madhuri Yeluri
980-322-5177; healthservices@tana.org

Benefits Coordinator
Venkateswara Rao Singu
(314) 680-8649; benefitscoordinator@tana.org

Media Coordinator
Paramesh Devineni
(860) 593-798; mediacoordinator@tana.org

NRI Students Coordinator
Dr. Uma Aramandla Katiki
(630)776 -9394; NRIstudentscoordinator@tana.org

Social Welfare Coordinator
Suneel Devarapalli
(404) 536-1183; socialwelfarecoordinator@tana.org

Youth Coordinator
Srinivasa Rao Cherukuri
(732) 331-4082; youthcoordinator@tana.org

Education Coordinator
Venkata Rao Adusumalli
(650) 440-2670; educationcoordinator@tana.org

Regional Coordinators

Sudheer Chand Narepalepu - New Jersey
Srinivas Bharthavarapu - New York
Phani Kantheti - Mid Atlantic
Sudheer Kommi - Capital
Ravi Chandra Vadlamudi - Appalachian
Ramprasad Chilukuri - North
Pradeep Kumar Chandanam - Ohio Valley
Ravi Kumar Potla - South Central
Satish Kotapati - DFW
Hemakumar Gotti - Southern California
Mounika Manikonda - New England
Shekar Kollu - Southeast
Rama Krishna Vankina - North Central
Sudheer Unnam - North West
Sriram Sunkari - North West



శ్రమయే దైవం
ఫోటో: శ్రీ అట్లూరి

మైనంపాడు
తుపాను బాధితులకు
తానా ఆపన్న హస్తం
14





తానా మిడ్ అట్లాంటిక్
యూత్ ఫుడ్ డ్రైవ్
16

ఛార్లెట్‌లో అడాప్ట్ స్ట్రీట్
విజయవంతం
20





కాలేజ్ విల్లేలో తానా
మెన్స్ డే విజయవంతం
24

తెలుగు పఠన పోటీల్లో
పాల్గొన్న విద్యార్థులు
30



ఇంకా...

TANA Foundation Donation Form ... 06
సంపాదకీయం ... 07
TANA Executive Committee ... 08
TANA Board of Directors ... 10
TANA Foundation ... 11
విశ్వగురుకులం విద్యార్థుల ఉత్సవ వేడుకలు ... 28
జానపదాలకు సువాసనలు అద్దిన కొసరాజు ... 32
అవధాన గురువులకు గురువందనం ... 34
వంశీ పొలమారిన జ్ఞాపకాలు
సుందరపల్లి సరోజిని ... 36

జ్ఞాపకాలు
సమర్పణ
- ఎ. జగన్నాథ శర్మ ... 44
కథ
చుక్క అరటి పండు
- వేంపల్లె షరీఫ్ ... 48
కవిత
మనుషులొస్తారు
- కె. శివారెడ్డి ... 57
సినిమా -
అతనొక్కడే?...
- శ్రీ అట్లూరి & జలపతి ... 58


KIRTILALS
Timeless craftsmanship.
A legacy that shines through generations
Visit our NJ Lounge at:
1000 Woodbridge Center Dr, Suite 100, Woodbridge, NJ 07095.
For any questions, please call 908-244-3300
www.kirtilals.com /kirtilalsonline
Scan to explore

TANA FOUNDATION

Division of Telugu Association of North America (TANA)
A not-for profit organization, Tax ID 36-3060732

To Donate or pledge please visit www.tana.org/donate or www.tanafoundation.org/donation or mail this form

We make a living by what we get; we make a life by what we give.

TANA FOUNDATION DONATION FORM

Name (First, Last): _____

Address: _____

Email Address:_____ Phone:_____

I would like to sponsor the following:

- Orphanages: US$_____
- Vaaradhi US$_____
- Scholarships ($250 each): US$_____
- Eye Camp ($600)
  (Requires filling the sponsorship form on the web): US$_____
- Cancer Camp ($1500 each): US$_____
- Cleft Lip Surgeries ($250 each): US$_____
- Libraries ($500 each): US$_____
- Other (Specify) _____ US$_____

Frequency (Check one) : ☐ One time ☐ Monthly ☐ Yearly

Check Number: _____ (Payable to TANA Foundation)

Credit Card Number: _____

Billing Address: _____

CV Code: _____

Please mail the completed form to:
TANA Foundation
Treasurer
26233 Taft Road,
Novi, MI 48374.

For any questions or comments, please send an email to foundation.chairman@tana.org



సంపాదకీయం

నవంబర్ 2026

ఎన్నికలు ముగిసాయి. ఫలితాలు దాదాపు ఊహించినట్టే వచ్చాయి. ఈ ఎన్నికల్లో గెలుపొందిన భారతీయులకు, ముఖ్యంగా తెలుగువాళ్లకు ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) అభినందనలు తెలియజేస్తోంది.

భారతదేశంలో పండుగల సీజన్ ముగిసింది. హాలోవిన్, థాంక్స్ గివింగ్‌లతో ఇక్కడ పండుగ వాతావరణం మొదలవుతోంది. ఇవి ప్రధానంగా అమెరికన్ పండుగలే అయినప్పటికీ మన తెలుగు వారందరూ వీటిని ఉత్సాహంగా జరుపుకోవడం సంతోషించదగిన విషయం.

వచ్చే సంవత్సరం తానా మహాసభలు జరుగుతున్న సందర్భంగా ఈ సంవత్సరం డిసెంబర్ నెలలో రెండు తెలుగు రాష్ట్రాల్లో సభల ప్రారంభ ఉత్సవాలు జరిపేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

చాలా థియేటర్లలో 'రామాయణం' సినిమా విడుదలయ్యి మంచి ఆదరణ పొందుతోంది. భారతీయుల ఆరాధ్య ఇతిహాసాన్ని ప్రపంచ ప్రజలకు తెలియజెప్పాలనే ఉద్దేశంతో ఈ సినిమా తీసినట్లు ఉందని మిత్రుల సంభాషణలో వ్యక్తమవుతున్న అభిప్రాయం. ఇది భారతీయులందరికీ గర్వకారణ కదా!

తానాపత్రికలో ఇక్కడి రచయితల రచనలు ఎక్కువగా ప్రచురించాలని భావిస్తున్నప్పటికీ రచయితలు, వ్యాసకర్తల నుంచి స్పందన లేకపోవటం వల్ల ప్రచురించలేకపోతున్నాం. దీనిని దృష్టిలో ఉంచుకుని తెలుగులో కాని, ఇంగ్లీషులో కాని రాయగలిగిన, రాస్తున్న రచయితలు, వ్యాసకర్తలను తమ రచనలు పంపి సహకరించవలసిందిగా కోరుతున్నాం.

Happy Holidays!



TANA EXECUTIVE COMMITTEE - 2025-2027



Naren Kodali
President



Srinivas Lavu
Executive Vice President



Niranjan Srungavarapu
Past President



Dr. Prasad Nalluri
Foundation Chairman



Sunil Pantra
Secretary



Venkata (Raja) Kasukurthi
Treasurer



Lokesh Konidala
Joint Secretary



Rajesh Yarlagadda
Joint Treasurer



Sai Bollineni
Community Service Coordinator



Saisudha Paladugu
Cultural Service Coordinator



Sohini Ayinala
Women Services Coordinator



Nagamalleswara Panchumarthy
Special Projects Coordinator



Krishna Prasad Sompally
International Coordinator



Sivalinga Prasad Chava
Sports Coordinator



Madhuri Yeluri
Health Services Coordinator



Venkateswara Rao Singu
Benefits Coordinator



Paramesh Devineni
Media Coordinator



Dr. Uma Aramandla Katiki
NRI Students Coordinator



Suneel Devarapalli
Social Welfare Coordinator



Srinivasa Rao Cherukuri
Youth Coordinator



Venkata Rao Adusumalli
Education Coordinator

REGIONAL COORDINATORS



Sudheer Chand Narepalepu
New Jersey



Srinivas Bharthavarapu
New York



Phani Kantheti
Mid Atlantic



Sudheer Kommi
Capital



Ravi Chandra Vadlamudi
Appalachian



Ramprasad Chilukuri
North



Pradeep Kumar Chandanam
Ohio Valley



Ravi Kumar Potla
South Central



Satish Kotapati
DFW



Hemakumar Gotti
Southern California



Mounika Manikonda
New England



Shekar Kollu
South East



Ramakrishna Vankina
North Central



Sudheer Unnam
North West



Sriram Sunkari
North West

TANA BOARD OF DIRECTORS - 2025-2027



Dr. Nagendra Srinivas Kodali
Director



Ravi Potluri
Director



Malli Vemana
Director



Hema C Kanuru
Director



Anil. C. Uppalapati
Director



Bharath Maddineni
Director



Janardhan Nimmalapudi
Director



Venkat Koganti
Director



Naren Kodali
President
Ex Officio Member



Niranjan Srungavarapu
Past President, EC
Ex Officio Member



Srinivas Lavu
Executive Vice President, EC
Ex-Officio Member



Sunil Pantra
Secretary
Ex Officio Member



Venkata (Raja) Kasukurthi
Treasurer
Ex Officio Member



Dr. Prasad Nalluri
Chairman
Ex-Officio Member



Bhakta Balla
Secretary, Ex-Officio Member



Srinivasa Oruganti
Treasurer
Ex-Officio Member

TANA FOUNDATION 2025-2027



Dr. Prasad Nalluri
Chairman



Bhakta Balla
Secretary



Srinivasa Oruganti
Treasurer



Naren Kodali
President (Ex-Officio)



Srinivasa Kukatla
Foundation Trustee



Raja Surapaneni
Foundation Trustee



Srinivas Yenduri
Foundation Trustee



Ramakrishna Chowdary Allu
Foundation Trustee



Suresh Puttagunta
Foundation Trustee



Sridhar Gottipati
Foundation Trustee



Srinivas Chand Gorrepati
Foundation Trustee



Sreekanth Doddapaneni
Foundation Trustee



Kiran Duggirala
Foundation Trustee



Trilok Kantheti
Foundation Trustee



Sateesh Kommana
Foundation Trustee



Tagore Mallineni
Foundation Trustee



Devendra R Lavu
Foundation Trustee



Satish Meka
Foundation Trustee



Madhukara B. Yarlagadda
Foundation Trustee

రైతు కోసం తానా

విత్తనం మొలకెత్తాలి...

చేనులో కలుపు పీకాలి...

పంటకు పట్టిన చీడను వదిలించాలి...

అకాల వర్షాలను తట్టుకోవాలి...

ధరల హెచ్చుతగ్గులు తట్టుకోవాలి...

సమాజానికి ఆహారం పెట్టాలి...

తాను మాత్రం ఆర్థికంగా, ఆరోగ్యంగా నష్టపోతూ

కూడా మనందరికీ ఆహారభద్రత కల్పిస్తున్న

రైతు కోసం మనం కూడా చిన్న సహాయం చేద్దాం.

రండి...

'రైతు కోసం తానా'లో భాగమవుదాం. ...

కృతజ్ఞతకు అర్థం చూపిద్దాం!

ఉత్తర అమెరికా తెలుగు సంఘమ్

TELUGU ASSOCIATION OF NORTH AMERICA

రైతుకోసం తానా

SCAN FOR DONATION

SUPPORT FARMERS WITH COST-EFFECTIVE, EASY-TO-USE LIGHTWEIGHT SPRAYERS AND PROTECTIVE KITS THAT ENHANCE CROP PRODUCTIVITY AND ENSURE THEIR HEALTH AND SAFETY.



PER EACH POWER SPRAYER WITH PROTECTIVE KIT **$100**



MASK



GLOVES,



GOGGLES



TORCH LIGHT



UMBRELLA

Donate: https://tana.org/donation/tana/80

RAJA KASUKURTHI
TANA Secretary
Project Coordinator

RAMANA ANNE
Rythu Kosam Chair
(704) 245-3891

Dr. JANAIAH KOTA, Ph.D
Rythu Kosam Advisor
(614) 499-7733

ANIL YALAMANCHILI
Rythu Kosam Advisor
(216) 256-3821

VENKAT KOSARAJU
Rythu Kosam Co-Chair
(614) 535-7129

PRASAD KOLLI
Rythu Kosam Co-Chair
(402) 807-6162

VEERALENIN THULLURI
Rythu Kosam Co-Chair
(708) 528-9446

PREM KONDREDDI
Rythu Kosam Co-Chair
(201) 286-7760

SRINIVAS CHOWDARY YALAMANCHI
Rythu Kosam Co-Chair
(302) 753-4886

SUDHAKAR BODDU
Rythu Kosam Co-Chair
(770) 330-0827

ఉత్తర అమెరికా తెలుగు సంఘము
TELUGU ASSOCIATION OF NORTH AMERICA

రైతుకోసం తానా
TARPAULINS



SCAN FOR DONATION



PER EACH TARPAULIN: $25

"Support our farmers with multi-use "Tarpaulins" for sun drying and protect farm produce, inputs, and poultry shelters from natural calamities."

Donate: https://tana.org/donation/tana/80

RAJA KASUKURTHI
TANA Secretary
Project Coordinator

RAMANA ANNE
Rythu Kosam Chair
(704) 245-3891

Dr. JANAIAH KOTA, Ph.D
Rythu Kosam Advisor
(614) 499-7733

ANIL YALAMANCHILI
Rythu Kosam Advisor
(216) 256-3821

VENKAT KOSARAJU
Rythu Kosam Co-Chair
(614) 535-7129

PRASAD KOLLI
Rythu Kosam Co-Chair
(402) 807-6162

VEERALENIN THULLURI
Rythu Kosam Co-Chair
(708) 528-9446

PREM KONDREDDI
Rythu Kosam Co-Chair
(201) 286-7760

SRINIVAS CHOWDARY YALAMANCHI
Rythu Kosam Co-Chair
(302) 753-4886

SUDHAKAR BODDU
Rythu Kosam Co-Chair
(770) 330-0827

మైనంపాడు తుపాన్ బాధితులకు తానా ఆపన్నహస్తం



ప్రకాశం జిల్లా ఒంగోలు సమీపంలోని మైనంపాడు గ్రామంలో భారీ తుఫాన్ కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ఆపన్నహస్తం అందించింది. తుపాన్ ప్రభావంతో మైనంపాడు గ్రామంలోని కుటుంబాల నివాసాల్లోకి వరదనీరు చేరడంతో వంట చేసుకునే పరిస్థితి లేక చిన్నారులు, పెద్దలు ఆహారం కోసం ఇబ్బందులు పడుతున్న విషయం తానా దృష్టికి వచ్చింది. ఈ పరిస్థితికి వెంటనే స్పందించిన తానా కోశాధికారి రాజా కసుకుర్తి, బాధిత కుటుంబాలకు తానా ఆధ్వర్యంలో భోజనాలు అందించేలా చర్యలు తీసుకున్నారు.

చిన్నారులు, మహిళలు, వృద్ధులు సహా బాధిత కుటుంబాలకు పౌష్టికాహారంతో కూడిన భోజనాలను పంపిణీ చేశారు. విపత్కర పరిస్థితుల్లో తమ ఆకలిని తీర్చేందుకు ముందుకు వచ్చిన తానా సేవలను స్థానికులు అభినందించారు. ఈ సందర్భంగా తానా కోశాధికారి రాజా కసుకుర్తి మాట్లాడుతూ, "ప్రకృతి వైపరీత్యాల సమయంలో ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం మనందరి సామాజిక బాధ్యత. అవసరంలో ఉన్నవారికి సకాలంలో సహాయం అందించడమే తానా సేవా లక్ష్యం," అని పేర్కొన్నారు.



తానా మిడ్ అట్లాంటిక్ యూత్ ఫుడ్ డ్రైవ్

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) మిడ్-అట్లాంటిక్ యూత్ వాలంటీర్లు అక్టోబర్ 25న పెన్సిల్వేనియాలోని మెకానిక్స్ బర్గ్‌లో 2026 ప్రాంతీయ ఫుడ్ డ్రైవ్‌ను విజయవంతంగా ప్రారంభించారు. అవసరంలో ఉన్న కుటుంబాలకు సహాయం చేయడానికి దాదాపు 1,800 పౌండ్ల ఆహార పదార్థాలను సేకరించి, వాటిని గ్రేస్ హౌస్ మినిస్ట్రీస్‌కు విరాళంగా అందించారు.

సోహన్ సింగు నేతృత్వంలోని మెకానిక్స్ బర్గ్ చాప్టర్ బృందం, సతీష్ చుండూరు, శ్రీనివాస్ కోట, రాజు గుండాల, వెంకట్ సుబ్బారావు ముప్పా, శ్రీనివాస్ అబ్బూరి, వెంకట్ నెల్లూరు, కృష్ణ పుట్లూరి, లక్ష్మణ్ బెల్లం, వంశీ ముప్పాళ్ల, సునీల్ పొందూరి, వేణు మక్కెన, నవీన్ తోకల, రాకేష్ పైడి వంటి అంకితభావం గల వలంటీర్లతో కలిసి పనిచేసింది. విరాళాలు సేకరించడంలో, ఆహారాన్ని సేకరించడంలో 'జవేంజర్స్' బృందం కూడా ముఖ్యమైన పాత్ర పోషించి, ఈ ప్రారంభ కార్యక్రమం విజయవంతానికి సహకారాన్ని అందజేసింది.

తానా కమ్యూనిటీ సర్వీస్ కోఆర్డినేటర్ సాయి బొల్లినేని ఈ ప్రారంభ కార్యక్రమానికి హాజరై, సామాజిక సేవ పట్ల తమ అంకితభావాన్ని కొనసాగించాలని యువ వాలంటీర్లను ప్రోత్సహించారు.

తానా బెనిఫిట్స్ కోఆర్డినేటర్ వెంకట్ సింగు, తానా మిడ్-అట్లాంటిక్ రీజినల్ రిప్రజెంటేటివ్ ఫణి కంతేటి, రామ్ తాడిశెట్టి మరియు చాప్టర్ ఛైర్ సోహన్ సింగు యువ వాలంటీర్లను ఉద్దేశించి ప్రసంగించారు. వారి అంకితభావాన్ని ప్రశంసిస్తూ, సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడానికి కృషిని నిరంతరం కొనసాగించాలని కోరారు. పాల్గొన్నవారి సేవలకు గుర్తింపుగా వాలంటీర్ సర్వీస్-అవర్ సర్టిఫికెట్లను పంపిణీ చేశారు.

తానా బోర్డ్ సభ్యుడు రవి పొట్లూరి ఫుడ్ డ్రైవ్‌లో పాల్గొన్నవారికి అభినందనలు తెలియజేస్తూ, సామాజిక




Telugu Association of North America
ఉత్తర అమెరికా తెలుగు




Telugu Association of North America
ఉత్తర అమెరికా తెలుగు సంఘము
TANA




Telugu Association of North America
ఉత్తర అమెరికా తెలుగు సంఘము
స్వాగతం సుస్వాగతం
TANA
Our Youth are Our Heritage
Est. 1977
ఉత్తర అమెరికా తెలుగు సంఘము
Telugu Association of North America


Telugu Association of North America
ఉత్తర అమెరికా తెలుగు సంఘము




Telugu Association of North Amer
ఉత్తర అమెరికా తెలుగు సంఘ





సేవ పట్ల నిరంతర అంకితభావంతో పనిచేస్తున్న మిడ్ అట్లాంటిక్ తానా నాయకత్వానికి, యూత్ వాలంటీర్లకు ఈ సేవలను నిరంతరం కొనసాగించేందుకు కృషి చేయాలని సూచించారు.

ఇలాంటి కార్యక్రమాలకు నిరంతరం ప్రోత్సాహం, మద్దతు అందిస్తున్న తానా అధ్యక్షుడు డాక్టర్ నరేన్ కొడాలి, తానా ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ లావు, తానా బోర్డ్ డైరెక్టర్ రవి పొట్లూరి, కమ్యూనిటీ సర్వీస్ కోఆర్డినేటర్ సాయి బొల్లినేని, తానా మిడ్-అట్లాంటిక్ రీజినల్ రిప్రజెంటేటివ్ ఫణి కంతేటి, తానా బెనిఫిట్స్ కోఆర్డినేటర్ వెంకట్ సింగులకు తానా మిడ్-అట్లాంటిక్ వలంటీర్లు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

తానా మిడ్-అట్లాంటిక్ ఫుడ్ డ్రైవ్ నవంబర్ 30, 2026 వరకు కొనసాగుతుంది. ఈ రీజియన్ వ్యాప్తంగా ఉన్న మరో 18 చాప్టర్లలో ఈ కార్యక్రమాలను నిర్వహించడానికి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.



ఛార్లెట్‌లో 'అడాప్ట్ స్ట్రీట్' విజయవంతం

అమెరికాలోని నార్త్ కరోలినా రాష్ట్రం చార్లెట్‌లో తానా అప్పలాచియన్ రీజియన్ ఆధ్వర్యంలో 'అడాప్ట్ ఏ స్ట్రీట్ – ఫేజ్ 2' కార్యక్రమాన్ని నవంబర్ 7, శనివారం విజయవంతంగా నిర్వహించారు.

దక్షిణ చార్లెట్ ప్రాంతంలోని ఆర్డ్రీ కెల్ రోడ్, టామ్ షార్ట్ రోడ్ అనే రెండు ప్రధాన రహదారులను దత్తత తీసుకుని, వాటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

ఈ కార్యక్రమంలో సుమారు ముప్పైమంది విద్యార్థి వాలంటీర్లు తమ తల్లిదండ్రులు, తానా సభ్యులు, స్థానిక నాయకత్వ బృందంతో కలిసి ఉత్సాహంగా పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణ, పరిసరాల పరిశుభ్రత, సామాజిక బాధ్యతపై అవగాహన పెంపొందించడంతోపాటు, స్థానిక సమాజానికి సేవ చేయడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.

ఈ సందర్భంగా చార్లెట్ సిటీ కౌన్సిల్ తానా బృందం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అభినందించి, రెండు ముఖ్యమైన రహదారులను దత్తత తీసుకుని సమాజ సేవలో భాగస్వాములు కావడం పట్ల ప్రశంసలు వ్యక్తం చేసింది.

కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థి వాలంటీర్లకు, వారిని ప్రోత్సహించి సహకరించిన తల్లిదండ్రులకు, తానా సభ్యులకు నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారిని తానా అధ్యక్షుడు నరేన్ కొడాలి, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్




ADOPT A
CITY STREET
TANA




Telugu Association of North America
ఉత్తర అమెరికా తెలుగు సంఘము
TELUGU ASSOCIATION OF NORTH AMERICA







శ్రీనివాన్ లావు ప్రత్యేకంగా అభినందించారు.

తానా అప్పలాచియన్ రీజియన్ నాయకత్వ బృందం రవి (నాని) వడ్లమూడి, ఠాగూర్ మల్లినేని, కిరణ్ కొత్తపల్లి, నాగ పంచుమర్తి, మాధురి ఏలూరి, కార్యక్రమ నిర్వహణలో కీలక పాత్ర పోషించారు.

సమాజసేవ, పర్యావరణ పరిరక్షణ, స్థానిక సమాజ అభివృద్ధి లక్ష్యంగా భవిష్యత్తులోనూ ఇటువంటి సేవా కార్య క్రమాలను కొనసాగిస్తామని తానా అప్పలాచియన్ రీజియన్ – చార్లెట్ ప్రతినిధులు తెలిపారు.

❊

Brilliant Springs

Skills today

Confidence tomorrow

Learning at Brilliant Springs is interactive, engaging, and practical.



Focus

- Coding
- Mental Math
- Maths (School)
- Science

Small class sizes

Big results!

Contact us today

info@brilliantsprings.com

www.brilliantsprings.com

కాలేజ్ విల్లేలో తానా ఇంటర్నేషనల్ మెన్స్ డే వేడుకలు విజయవంతం

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) మిడ్-అట్లాంటిక్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాల్లో భాగంగా 2026 నవంబర్ 15వ తేదీన పెన్సిల్వేనియా రాష్ట్రంలోని కాలేజ్ విల్లేలో తానా ఇంటర్నేషనల్ మెన్స్ డే వేడుకలతోపాటు ఈషా ఫౌండేషన్ యోగా, ధ్యానకార్యక్రమాన్ని నిర్వహించారు. యోగ నమస్కార్, నాడీ శుద్ధి, మిరాకిల్ ఆఫ్ మైండ్ మెడిటేషన్ వంటి యోగ, ధ్యాన ప్రక్రియలపై వచ్చిన వారికి శిక్షణ ఇచ్చారు.



ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి అమూల్యమైన సహకారం అందించిన ఈషా ఫౌండేషన్‌కు, ముఖ్యంగా శ్రీదేవి, గజేంద్ర బాబుకి, తరగతులను అత్యంత నైపుణ్యంతో, అంకితభావంతో, స్ఫూర్తిదాయకంగా నిర్వహించిన శిక్షకులు ఆరోన్ ఆడమ్స్, చిరంజీవి కంచర్లకు తానా టీమ్ హృదయపూర్వక అభినందనలను తెలియజేసింది. వారి అనుభవం, మార్గదర్శకత్వం, జ్ఞానం ఈ కార్యక్రమంలో




ఉత్తర అమెరికా తెలుగు సంఘము
Telugu Association of North America
TANA
UDAY SUNKAR


TANA
Telugu Associati


ASPIRING EAGLES
UDAY SUNKARA
EXIT







పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ఎంతగానో ఉపయోగ పడ్డాయని, అలాగే ఈ కార్యక్రమ నిర్వహణకు అవసరమైన వేదికను ఉదారంగా అందించి సహ కరించిన ఉదయ్ సుంకరకు, వలంటీర్లకు, ఇతరు లకు తానా నాయకులు ధన్యవాదాలు తెలియ జేశారు.

తానా మిడ్-అట్లాంటిక్ టీమ్ ఇలాంటి కార్య క్రమాన్ని ఏర్పాటుచేసి, విజయవంతంగా నిర్వహిం చడంపై తానా బోర్డ్ డైరెక్టర్ రవి పొట్లూరి సంతోషం వ్యక్తం చేయడంతోపాటు అందరికీ అభినందనలు తెలిపారు.

తానా మిడ్ అట్లాంటిక్ టీమ్ రీజినల్ రిప్రజెం టేటీవ్ ఫణి కంతేటి, సతీష్ తుమ్మల, సురేష్ యలమంచి, రంజిత్ మామిడి, కృష్ణ నందమూరి తదితరులు ఈ కార్యక్రమ నిర్వహణకు కృషి చేశారు.

కమ్యూనిటీ అభివృద్ధికి తోడ్పడే ఇలాంటి కార్య క్రమాలకు ఎల్లవేళగా అండగా ఉంటున్న తానా అగ్ర నాయకులకు, అలాగే ఈ కార్యక్రమానికి రుచి కరమైన భోజనాలను అందించినవారికి, ఇతరులకు తానా మిడ్ అట్లాంటిక్ టీమ్ ధన్యవాదాలు తెలియజేసింది. ❊

విశ్వ గురుకులం విద్యార్థుల ఉత్సవ వేడుకలు...

రామాయణ ప్రతిభా ప్రదర్శన





ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) విశ్వ గురుకులం ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యార్థుల ఉత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రామాయణం అభ్యసిస్తున్న విద్యార్థులు తమ ప్రతిభను అద్భుతంగా ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన తానా సంస్థ చైర్మన్ నాగేంద్ర శ్రీనివాస్ కొడాలి , అధ్యక్షులు నరేన్ కొడాలి విద్యార్థులకు ఆశీస్సులు అంద జేశారు. రామాయణ విద్యను బోధిస్తున్న గురువుల సేవలను అభినందిస్తూ వారికి కృతజ్ఞతలు తెలియ జేశారు. ఠాగూర్ మల్లినేని కూడా ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

విశ్వ గురుకులం నిర్వాహకులు రామ్ మారం విద్యార్థుల ప్రతిభను, ఉపాధ్యాయుల అంకితభావాన్ని, తల్లిదండ్రుల సహకారాన్ని ప్రత్యేకంగా ప్రశంసించారు.

రామాయణం పుస్తక రచనలో సహకారం అందించిన మామిళ్ల లోకనాథం గారు ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలువైన సూచనలు అందిస్తూ ఉపాధ్యాయుల కృషిని, విద్యార్థుల పురోగతిని, నిర్వాహకుల సేవలను అభినందించారు.

అలాగే పాఠశాల కార్యదర్శి శ్వేత వెలగలేటి, పద్మిని, సిద్ధార్థ్ పుట్రేవు విద్యార్థుల ప్రదర్శనలను ఆసక్తిగా తిలకించి, వారి ప్రతిభను ప్రశంసిస్తూ మరింత ప్రోత్సహించారు.

విశ్వ గురుకులంలో రామాయణ తరగతులను వంశీ శ్రీవాత్సవ భద్రిరాజు, రేవతి పుట్రేవు, సుష్మిత మక్కపాటి, శ్రీరేఖ పంచవటి, భాగ్యలక్ష్మి గుమ్మడి, వంశీ బొల్ల, అనూష నిమ్మగడ్డ, సుష్మ కొల్లూరి తదితర ఉపాధ్యాయులు బోధిస్తున్నారు.

అమెరికాలో నివసిస్తున్నప్పటికీ తమ పిల్లలకు వాల్మీకి రామాయణాన్ని సంపూర్ణంగా నేర్పిస్తున్న విశ్వ గురుకులం సేవల పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. గురువులకు, నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, నైతిక విలువలను భావితరాలకు అందించడంలో తానా విశ్వ గురుకులం కృషి చేస్తుంది. రామాయణంలోని ఆదర్శాలను విద్యార్థుల జీవితాల్లో భాగం చేస్తూ, సంస్కృతి పరిరక్షణకు సేవలు అందిస్తుంది.

ఉత్తర అమెరికా తెలుగు సంఘము
TELUGU ASSOCIATION OF NORTH AMERICA

రామాయణం

నైతికవిలువల తరగతులు

(ఇతిహాసాలలోని కథామృతం)

Classes on Ethical Values from Ramayana for all age groups

Batches starting on Wed, Thu, Sat & Sun



Registration link : https://events.tana.org/event/viswa-gurukulam-2026

Dr. NAREN KODALI
President

SRINIVAS LAVU
EVP

More info:

RAJANI MARAM
viswagurukulam@tana.org

'తెలుగు పఠన పోటీల్లో' ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు

డిట్రాయిట్ తెలుగు అసోసియేషన్ (DTA), తానా సంయుక్తంగా తెలుగు పఠన పోటీలు నిర్వహించాయి. ఇందులో యువ విద్యార్థినీ విద్యార్థులందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. పిల్లలు తెలుగులో అనర్గళంగా మాట్లాడే విధంగా, తెలుగు నేర్చుకునేలా ప్రోత్సహించేందుకు అలాగే మన మూలాలతో అనుబంధం వుండేలా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

ఈ కార్యక్రమానికి న్యాయనిర్ణేతలుగా శ్రీలక్ష్మీ, శిరీష లంక, మాధవి నెక్కంటి, కృష్ణమోహన్ బూదరాజు, శివ అడుసుమిల్లి వ్యవహరించారు. ఈ సందర్భంగా వీరు పోటీలో పాల్గొన్నవారందరి ప్రతిభా విశేషాలను నిశితంగా గమనిస్తూ మార్కులు వేశారు.

ఈ కార్యక్రమంలో గెలిచిన వారు

1. జెస్విత శ్రీకాకుళపు (కాంటన్ మనబడి)
2. శ్రీ నాగదిత్య అట్లూరి (కాంటన్ మనబడి)
3. నిషిత (కాంటన్ మనబడి)
4. శ్రీకర్ పోలిసెట్టి







6-8 గ్రేడ్ విజేతలు

1. ఆరాధ్య నవులూరి (నోవి మనబడి)
2. దీప్య సిరిమామిళ్ల (నోవి మనబడి)
3. ఆద్య సొలిగె (ట్రాయ్ మనబడి)
4. విదూషీ చెరువు (నోవి మనబడి)

పాల్గొన్న విద్యార్థులందరికీ నిర్వాహకులు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే వారిని ప్రోత్సహించిన వారి తల్లిదండ్రులను, గురువులకు ధన్యవాదాలు ప్రకటించారు. మరోవైపు ఈ కార్యక్రమానికి విచ్చేసిన న్యాయ నిర్ణేతలకు కూడా ధన్యవాదాలు ప్రకటించారు.

తెలుగు భాషలోని అందాన్ని ఆస్వాదించేలా, అత్యంత విలువైన భాషగా భావించేలా పిల్లలను ప్రతిరోజూ ప్రోత్సహించాలని నిర్వాహకులు పిలుపు నిచ్చారు.



జానపదాలకు సరికొత్త సువాసనలు అద్దిన కొసరాజు

తానా ప్రపంచ సాహిత్యవేదిక, కళావాహిని, టాంటెక్స్ సంస్థలు సంయుక్తంగా జానపద కవి సార్వభౌమ కొసరాజు రాఘవయ్య చౌదరి సర్వలభ్య రచనల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించాయి. ఫ్రిస్కోలో జరిగిన ఈ కార్యక్రమానికి కొసరాజు కవితావైభవం పేరిట సిద్ధాంత వ్యాసాన్ని రచించి నాగార్జున విశ్వ విద్యాలయం నుంచి పిహెచ్.డి. పట్టాతోపాటు బంగారు పతకం అందుకున్న ప్రముఖ రచయిత డా. నల్లూరి రామారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

రామారావు మాట్లాడుతూ మట్టి పరిమళాలను గట్టిగా పట్టుకుని కొసరాజు జానపదాలకు సరికొత్త సువాసనలు అద్దారని కొనియాడారు. ఆయన రచనలను ఉటంకించారు. శ్రీనాథ పద నిఘంటువు, తిక్కన పదకోశం మాదిరి కొసరాజు పద నిఘంటువు రూపొందించాల్సిన ఆవశ్యకతను గుర్తుచేశారు. పల్లె జీవనశైలిని అతిసమీపంగా గమనించిన ఆయన వాటినే తన పాటలకు పునాదులుగా చేసుకున్నారని తెలిపారు. కొసరాజు రచించిన గండికోట యుద్ధం ఆయనలోని మరో కోణాన్ని స్పృశిస్తుందని వెల్లడించారు.

మద్దుకూరి చంద్రహాస్ మాట్లాడుతూ వ్యంగ్యానికి, హాస్యానికి చిరునామాగానేగాక దూరదృష్టితో వాస్తవికతను ప్రతిబింబించే రచనలు చేసిన ప్రతిభాశాలి కొసరాజు అని కొనియాడారు. టోపీ, లారీ, సిగరెట్, ఇల్లరికం, పేకాట, పకోడి... ఇలా వస్తువు ఏదైనా సహజ సిద్ధమైన పదజాలంతో రాఘవయ్య మంచి పాటలు రాశారని వెల్లడించారు. డా. తోటకూర ప్రసాద్ మాట్లాడుతూ రాఘవయ్య చౌదరి జానపద కవితా రసరాజుగా చిరస్మరణీయులని పేర్కొన్నారు.

రైతు అన్నదాత, కవి జ్ఞానదాత అని ఇవి రెండూ కలిసిన కొసరాజు సాహితీ చైతన్య ప్రదాత అని అన్నారు. నాలుగో తరగతి వరకు మాత్రమే చదువుకున్న రాఘవయ్య పరిశ్రమతో, పల్లెకారుల జీవనాన్ని సమీపంగా చూసిన అనుభవాలతో ఆలోచింపజేసే





పాటలకు ప్రాణం పోశారని వెల్లడించారు. కొసరాజు సాహిత్యాన్ని రూపొందించే క్రమంలో తనకు సహకరించిన వారికి ధన్యవాదాలు తెలిపారు. అనంత్ మల్లవరపు సమన్వయపరిచిన ఈ కార్యక్రమంలో స్థానిక గాయనీగాయకులు కొసరాజు రచించిన గేయాలను ఆలపించారు.

— COLLEGE ADMISSIONS COUNSELING

Insider Knowledge. Exceptional Results.

An experienced educational consultant and former US diplomat and visa officer, Todd Pierce has a record of helping clients find and get into the schools where they belong. He has visited over 60 universities in North America, Asia, and Europe and worked with students applying for undergraduate study, graduate/professional school, and various fellowships.

Head to my website to schedule a complimentary 20-minute consultation.

Admissions Counseling | Financial Aid | Essay Coaching | Career Advice



Todd Pierce

• Former U.S. Visa Officer • Immigration Rules Expert • US · Canada · International • Stanford BA · Yale MA

PIERCE ADMISSIONS

pierceadmissions.com

తానా ప్రపంచ సాహిత్య వేదిక

అవధాన గురువులకు వందనం... గురువందనం

తానా సంస్థ సాహిత్య విభాగం 'తానా ప్రపంచ సాహిత్య వేదిక' ఆధ్వర్యంలో గత ఆరున్నర సంవత్సరాలుగా 'నెల నెలా తెలుగు వెలుగు' పేరిట ప్రతి నెలా ఆఖరి ఆదివారం అంతర్జాతీయ అంతర్జాల దృశ్య సమావేశాలు నిర్వహిస్తున్న విషయం విదితమే. 97వ అంతర్జాల సమావేశం సమన్వయకర్త చిగురుమళ్ల శ్రీనివాస్ స్వాగతోపన్యాసంతో ప్రారంభమై విజయవంతంగా ముగిసింది.

ప్రత్యేక అతిథిగా పాల్గొన్న గురు సహస్రావధాని డా. కడిమిళ్ల వరప్రసాద్ మాట్లాడుతూ, అవధాన రంగంలో సుప్రసిద్ధులైన వారిలో ఆరుగురు అవధానులు ఒకే వేదికపై పాల్గొని తమను అవధానులుగా తీర్చిదిద్దిన గురువులకు కృతజ్ఞతలు తెలియజేయడం ఇదే తొలిసారి అన్నారు. ఇలాంటి కార్యక్రమానికి శ్రీకారంచుట్టిన తానా ప్రపంచ సాహిత్యవేదిక నిర్వాహకులు డా. ప్రసాద్ తోటకూర, వారి బృందం అభినందనీయులు అన్నారు. తెలుగువారికే సొంతమైన ఈ అవధాన ప్రక్రియను పరిరక్షిస్తున్న ఈ అవధానులకు ఆశీస్సులు, వీరిని స్ఫూర్తిగా తీసుకుని మరింతమంది అవధానులు తయారుకావాలని ఆకాంక్షించారు.

డా. ప్రసాద్ తోటకూర మాట్లాడుతూ, ఏకాగ్రతకు ప్రతీకలై, జ్ఞాపకశక్తికి నిలువెత్తు నిదర్శనాలై, ఆశు కవిత్వానికి అపూర్వమైన వైభవంతో, ప్రశ్నకు పద్యంతో, సమస్యకు సమయస్ఫూర్తితో, సవాలుకు సృజనాత్మకతతో సమాధానమిచ్చే అష్టావధాన, శతావధాన, సహస్రావధాన సంప్రదాయాలను పరిరక్షించి అవధాన విద్యను





మనకు వారసత్వంగా అందించిన, అందిస్తున్న సాహితీ మూర్తులకు, అవధాన గురువులందరికీ శతకోటి వందనాలు అన్నారు.

ఈ అవధాన గురువందనం కార్యక్రమంలో పాల్గొన్న అవధానులు వారి వారి అవధాన గురువుల పాండిత్య ప్రతిభ, క్రమశిక్షణ, శిక్షణా విధానం, శిష్యులపై వారు చూపిన అభిమానం, వాత్సల్యం, సహనం వల్లనే అవధానరంగంలో నేడు తాము అవధానులుగా కొనసాగ గల్గుతున్నామని, అందుకు ఏమిచ్చినా తమ గురువుల ఋణం తీర్చుకోలేమని వారికి వినమ్ర ప్రణామాలను తెలియజేశారు.

గీతావధాని, అష్టావధాని యర్రంశెట్టి ఉమా మహేశ్వరరావు – వారి తొలి గురువు సద్గురు డా. ఉమర్ ఆలీషా, ఏ. సచ్చిదానందమూర్తిగార్ల ప్రతిభా పాటవాలను ప్రస్తుతించారు.

సహస్రావధాని కోట వేంకట లక్ష్మీనరసింహం – వారి గురువు గురుసహస్రావధాని డా. కడిమిళ్ల వరప్రసాద్ గారికి...

శతావధాని డా. ఆముదాల మురళి – వారి గురువు శతావధాని, కవి, పండితులు, పద్మశ్రీ డా. ఆశావాది ప్రకాశరావు గారికి...

ద్విశతావధానిని డా. బులుసు అపర్ణ – వారి గురువు అవధాన ప్రాచార్యులు డా. ధూళిపాళ మహాదేవమణి గారికి...

పద్యకోకిల, అష్టావధాని డా. బోచ్కర్ ఓమ్‌ప్రకాశ్ – వారి గురువులు డా. అవధానం రంగనాథ వాచస్పతి; డా. ఆయాచితం నటేశ్వరశర్మ, శతావధాని డా. పాలపర్తి శ్యామలానంద ప్రసాద్ గార్లకి...

శతావధాని నల్లాన్ చక్రవర్తుల సాహిత్ – వారి గురువులు శతావధాని పద్మశ్రీ డా. ఆశావాది ప్రకాశ రావు; ప్రముఖ కవి, అన్నమరాజు ప్రభాకరరావు; అచ్చ తెనుగు శతావధాని డా. పాలపర్తి శ్యామలానంద ప్రసాద్, శతావధాని డా. ఆముదాల మురళి గార్లకి...

గురు వందనం సమర్పించారు.

సుందరపల్లి సరోజిని

మా కొయ్యతో జ్ఞాపకాలు



"రే పు తెల్లవారుఝామున మా రావులపాలెం గోదాట్లో దూకి ఆత్మహత్య చేసుకుందామా అన్న ఆలోచనలో వున్నాను. నన్ను డిస్టర్బ్ చెయ్యొద్దు," అనేసి ఫోను డిస్కనెక్ట్ చేసేడా గొలుగూరి గోపాలకృష్ణారెడ్డి.

మళ్లీ మోగింది ఫోను.

లిఫ్ట్ చేసిన గోపాలకృష్ణ చెవి దగ్గర పెట్టుకున్నాడు తప్ప మరేం మాటాడలేదు.

"రేపోసారి నన్ను కలిసి నాతో నిమిషం మాటాడితే మీ అంచనాలు ఆలోచన్లూ మారొచ్చేమో! అప్పటికీ మీలో ఏ మార్పూ రాకపోతే మీ జీవితాన్ని మీరనుకుంటున్నట్టే ముగిద్దురు గాని... నాకోసం ఒకే ఒక్కరోజు మీ కార్యక్రమాలు వాయిదా వెయ్యండి," అంటా చాలా ప్రాధేయపడతా అడిగినా సుందర పల్లి సరోజిని చాలా మృదువుగా డిస్కనెక్ట్ చేసింది.



అసలు తనతో ఆ మనిషికి పనేంటీ?... తనతో మాటాడాలని ఎందుకింత తాపత్రయపడ్తుందీ... ఆలోచిస్తున్న గోపాలకృష్ణ.. ఆ విషయం గురించిగానీ అడుగుతుందా అన్న ఆలోచన రావడం, క్షణాల్లో అది గాలికొండంత పెద్దదైపోడంతో ఊపిరాడ్డం కష్టమయ్యింది.

❊

గోపాలకృష్ణ లీజ్‌కి తీసుకుని చేస్తున్న ఆ పదెకరాల రొయ్యల చెరువులూ చాలా ప్రశాంతమైన వాతావరణంలో ఉన్నాయి.

కావల్సినన్ని నీళ్లు చెరువుల్నిండా పట్టి బస్తాలతో కల్లుప్పేసి ఆ చప్పనీటిని ఉప్పునీరు చేస్తాడు. ఉప్పాడ అవతలున్న అవంతీ హెచరీలోంచి తెచ్చిన రొయ్యి పిల్లల్ని ఎకరానికి రెండున్నర లక్షల చప్పునేస్తాడు. వైట్‌స్పాట్, వైట్‌గట్ లాంటి వైరస్‌లు దరిదాపులోకి రాకుండా చూసుకుంటాడు. చెరువు ఒడ్డునే పాక వేసుకుని వుంటా, ఆ పాక లోపల చూరుకి వేలాడదీసిన దేవుళ్ల పటాలకి పూజలు చేసుకుంటా ఆ చెరువుల్లో రొయ్యిపిల్లల్ని చంటి పిల్లల్లా చూసుకుంటాడు.

అలా రొయ్యల పంట పండిస్తున్నతనికి, సరిగ్గా తొంభై రోజులకి దిగిపోయింది కాపు.

పదెకరాల మీదా కోటీ అరవైలక్షల ఆదాయం. పాకలో దేవుళ్లకి పూజలు చేసుకుంటున్నట్టే ఆ రొయ్యల వ్యవసాయం చేసుకుంటున్న గోపాలకృష్ణ మూడేసి నెలలకోసారి దిగిపోతున్న రొయ్యల పంట మొత్తం తొమ్మిది నెలలకీ గల్పి మూడుకోట్ల అరవైలక్షల నికార్సయిన ఆదాయం.

ఇంత నిష్టతో చేస్తున్న అతన్ని చూస్తున్న శ్రేయోభిలాషుల సలహాలు విని, పదెకరాలల్లా ఒకేసారి వందెకరాలు లీజ్‌కి తీసేసుకుని అదే నిష్టతో చెయ్యడం మొదలెట్టేటప్పటికి ఈ ప్రాన్ కల్చర్ రైతులంతా ఆ గోపాలకృష్ణ చుట్టూ మూగిపోయి రకరకాల విషయాల మీద సంప్రదించడాలూ సలహాలడగడాలూ చేస్తున్నారు. కొత్తగా పరిచయమైన మల్లిడి సుధాకరూ, సూరీడుగారి సాంబులురెడ్డి, "ఎప్పుడు చూసినా ఆ రొయ్యల పెంపకం గురించేనేంటీ మనిషన్నాకా కాస్త కళాపోసనుండాలి," అంటా గ్లాసులో స్కాచ్ పోసి ఆఫర్ చేస్తున్నారు.

"పెద్దాపురంలో సత్యా థియేటర్ వీధిలో జయలక్ష్మి కంపెనీ వుంది. అందులో బిందుమాధురుంది," అన్నాడు సుధాకర్.

"కాదెహే... దర్గాపేటలో కోటి, శాంతామణి ఇంటవతల సరోజిని ఉంది," అన్నాడు సాంబులు రెడ్డి.

"సరోజిని చాలా కాస్ట్‌లీ గదా?" అని సుధాకరంటే, "అయినా పర్లేదు, మన గోపాలకృష్ణ లాంటి ఎల్.బోర్డ్‌కి ఆ సరోజినే కరక్టు."

"పదండి మరి," అన్నాడా సాంబులు.

❊

వెన్నెల రోజులు. గాలి వేడిగా ఉంది. కాకినాడ వేపెళ్లే ఈస్టర్న్ డెల్టా కాలువ పక్కనించే వెళ్తున్న కారు బిక్కవోలు వంతెన దిగి, పెద బ్రహ్మదేవం, మేడపాడూ దాటేకా సామర్లకోట వంతెన ఎక్కి పెద్దాపురం వేపెళుతుంది.

ఆకాశంలో చంద్రుడు చాలా గుండ్రంగా వెనకనించి చూస్తున్న వెండి బిందెలాగ వెలుగుతున్నాడుగానీ గాలి పరిస్థితి ఏ మాత్రం మారలేదు.

కారు వక్కలంక వీధిలోకి పోనిస్తా, "ఇక్కడ రవణమ్మ, సుంకర మాలతి కంపెనీలున్నాయి," అంటా మానస బార్ వీధిలోకెళ్లనిచ్చి, "మువ్వల సీతా, వెండిపూల శ్యామలా ఈ వీధిలో వున్నారు. ఇదంతా కాదులే," అంటా దర్గావీధిలో ఆ ఖరీదైన ముదురు నీలంరంగు మేడ ముందాపేసేడు కారుని.

ఆ సాంబులు రెడ్డి వెనకాలే లోపలికి నడుస్తుంటే ఏ మూల చూసినా ఖరీదే. ఏ పక్కకి అడుగేసినా ఖరీదే.

నలుపూ పసుపూ సన్నగళ్ల చీరతో, సన్నజాజుల వాసనతో ఎదురొచ్చినా సరోజినికి, "ఇతను గొలుగూరి గోపాలకృష్ణారెడ్డి," అంటా పరిచయం చేసిన సాంబులు, "మావోడికి ఫస్ట్ టైము. అన్నీ నువ్వే నేర్పాలి," అనేసెళ్లిపోయేడు.

లోపలికి తీసుకెళ్లినా సరోజినితో, "ముందు నాకే మొచ్చో, ఏం రాదో చూసేకా నువ్వు నేర్పుదూగాని," అంటా ఆ సరోజిని మీదికి మృదువుగా కలబడిపోతా, మధ్య మధ్యలో ఎగబడిపోతా అంతకుముందే మగాడూ

చూపించని కొత్తదనాలూ, చక్కదనాలూ ఆ సరోజినికి చూపించినా గొలుగూరి గోపాలకృష్ణారెడ్డి ఈ జన్మకి అతన్ని మర్చిపోలేకుండా చేస్తున్నాడు.

చాలా చక్కని కష్టాన్ని చాలా ఇష్టంగా పడ్డాకా చెమట్లు కారుతున్న శరీరంతో వెల్లకిలా పడుకున్నాడా పెద్దాపురం పట్టుపరుపు మీద.

"ఫేను స్పీడు ఇంకా పెంచనా?" అంది.

"కిటికీలోంచొచ్చే గాలికి చెమటారుతుంటే బాగుంది," అంటా ఆ సరోజిని వేపు తిరిగి ఆ మనిషినే చూస్తుంటే, "నీకు నేర్పడంగాదు, నీ దగ్గర చాలా నేర్చుకోవాలి," అంది.

"చాలా నిజాయితీగా మాటాడ్తున్నావు," అన్నాడు.

"అవునా?" అంటా నవ్వి, "ఏమన్నా విశేషాలు చెప్పండి," అంది.

"ఏం చెప్పనూ... ఆఁ... మా రొయ్యల చెరువులెక్క డున్నాయో తెల్సా సరోజినీ?... అమలాపురం, అల్లవరం దాటి కొమరగిరి పట్నం వెళ్తే పక్కనే నత్తరామేశ్వరం అనే ఊరు, దాని ఎంట్రీలో చిన్న బ్రిడ్జి. దాన్ని ఆన్చే వందె కరాల్లో ఎనభై చెరువులు..." అంటా చెపుతుంటే నిద్రలో కెళ్లిపోయిందా సరోజిని.

ఆ మనిషినే చూస్తా, 'బాగా అలిసిపోయింది లేపడం ఎందుకులే,' అనుకుంటా బట్టలేసుకుని బయ ల్దేరినా గోపాలకృష్ణ ఆ రాత్రికి రాత్రే వాళ్ల రొయ్యల చెరువుల దగ్గర కెళ్లిపోయేడు.

❊

ఏ వైరస్‌ల్లాంటివి దరిదాపుల్లోకి రాకుండా రాత్రీ పగలనక ఆ చెరువుల గట్ల మీదే కలతిరుగుతున్నాడు.

ఆ వారం చెరువుల్లో వాటర్ టెస్ట్ చేస్తుంటే ఓడల రేవు (ఆ వూరి పేరు) దగ్గర చేబ్రోలు రాజుగారి చెరువుల్లో పనిచేసే గుమస్తా గంగరాజు ఈ చెరువుల్లోపలకొస్తుంటే రావొద్దు వెళ్లిపొమ్మంటా పెద్ద పెద్ద కేకలేసి తరిమేసేడు గోపాలకృష్ణ.

అది చూసిన ఇక్కడి కొత్త గుమాస్తా, "ఎందుకు రావొద్దంటా అంతంత కేక లేసేసేరు?" అన్నాడు.



పెద్దాపురంలో మానస బార్ వీధి

చిరాగ్గా ఆడికేసి చూసిన గోపాలకృష్ణ, "ఆ చెరువులో వైరస్సుంటే ఈడితోపాటే ఇక్కడికొచ్చేసి మన చెరువు ల్లోపల దూరిపోద్ది తెల్సా?" అనేటప్పటికి, 'అవునా!' అంటా గుడ్లు తేలేసేడా కుర్ర గుమాస్తా.

అలా రాత్రీ పగలనక చాలా కష్టపడ్తున్న తను ఇక రెండు మూడురోజుల్లో క్రాప్ వచ్చేస్తుంది తనని కోట్లకి అధిపతిని చేసెయ్యబోతుందంటా కలలు గంటున్నాడు.

అలా పరమానందంగా వున్న తను పొద్దుటే తలారా స్నానం చేసేసి పాకలో పటాలకి పూలు పెట్టి వెలిగించిన అంబికా అగరొత్తులు పటాల ఫ్రేముల మూల గుచ్చి మనసారా దణ్ణమెట్టుకున్నాడు.

❊

ఇక పెరిగిన ఆ రొయ్యల పంటని రేపట్నుంచి వలలేసి పట్టేస్తారనగా ఆ సాయంత్రంనించీ మొదలైన వర్షం, రాత్రనకా పగలనకా కురుస్తానే వుంది. బంగాళా ఖాతంలో తుఫానంట.



దర్గాపేట

అలాగది ఒక రోజుగాదు రెండ్రోజులుగాదు వారం పదిరోజులు నిమిషమన్నా సందివ్వకుండా కురుస్తానే వుండటంతో చెరువులన్నీ ములిగిపోయి నేలానీరూ ఏకమైపోడంతో బయటికొచ్చేసినా చెరువుల్లో రొయ్యలు ఎటెటో కొట్టుకెళ్లిపోడంతో నెంబర్ వన్ కోటీశ్వరుడై పోతాడనుకున్న ఆ గొలుగూరి గోపాలకృష్ణారెడ్డి నెంబర్ వన్ బికారైపోయేడు.

❊

ఆ వంద ఎకరాల ఫ్రాన్ కల్చర్‌కి రకరకాల చోట్ల అప్పులు చేసిన గోపాలకృష్ణకి ఇప్పుడేమీ మిగలకుండా పోడంతో డాబా ఇల్లూ, పదెకరాల పొలం, కారు అన్నీ పోయి ఆ రావులపాలెం సెంటర్లో తిరుగుతున్న తనని పలకరించే నాధుడు కనపడ్డంలేదు.

ఆవేళ పొద్దుట వంతెన కింద నించి నడుచుకుంటా సూర్రావు హోటలు దగ్గరకొచ్చేటప్పటికి టిఫిన్లు తింటా జనం.

తనని చూసిన ఆ జనాల్లో జగ్గిరెడ్డి, "గోపాలకృష్ణేనా లేకపోతే ఆడి డబల్ ఫొటోగానీనా?" అనేటప్పటికి నవ్వేసిన నరసారెడ్డి, "నీకు చూపు బాగా మందగించింది మాయ్యా, గోపాలకృష్ణకి డబల్ ఫొటో మనిషి మన రావులపాలెంలోగానీ దీన్ని ఆన్చి వున్న ఊబలంకలోగానీ లేడు," అన్నాడు.

"అయితే పలకరిద్దామా?"

"ఏవని పలకరిద్దాం?"

"అదేరా అలా ఆ పదెకరాల చొప్పున హాయిగా చేసుకెళ్లక ఒకేసారి వందెకరాలని దిగేవు, చూడివ్వేళ అని... చూద్దాం ఏవంటాడో?"

"ఏవంటాడూ? ఏదో అనుకుంటే ఏదో అయ్యిందిలే అంటాడు తప్ప తిరుగుబోతు ఎదవలు సాంబులు గాడి లాంటోళ్లతో కాకినాడలో ఆడోళ్ల దగ్గరకెళ్లి తగలేసుకున్నానీ, తాగి తందనాలాడేవని ఒప్పుకుంటాడా?"

"మధ్యొచ్చిన రొయ్యల పంటల్లో లాభాలకి కాళ్లు నేలమీద ఆనలేదురా కుర్రోడికి. ఎక్కువకి పోతే ఇదిగో ఇలాగే వుంటది మరి?"

ఇంకక్కడ నిలబడ్డం తనవల్లగాక నడుచుకుంటా ఆర్కే రెస్టారెంట్ దగ్గరకెళ్తే ఇక్కడికంటే ఎక్కువ మందున్నారు జనం.

అలా ముందుకెళ్లిపోతా సక్సెస్ లేకపోతే మనిషి గురించి ఇంత దారుణంగా మాటాడేసుకుంటారా? చిన్న సందు దొరికితే చాలీళ్లకి. నిజానిజాలు మరక్కర్లేదు అంతేనా?

సీఆర్సీ క్లబ్బుకెళ్లే దారమ్మటెళ్తా దారిపక్కనే ఆగున్న సిమ్మెంట్‌కలర్ క్రెటా కారునే చూస్తా వుండిపోయేడు.

మొన్న అప్పులోళ్లకిచ్చేసిన తన కిష్టమైన తన కారు. ఆ కలర్ కోసం వైజాగ్ షోరూమ్ వాళ్లతో బాగా గొడవపడి మరీ సాధించేడు.

చాలా ఖర్చుపెట్టేడు ఇంటీరియర్ డెకరేషన్‌కి. పీగాగస్ బ్రాండ్ సీట్లు. వెయ్‌కో బ్రాండ్ ఫ్రిజ్ స్లీవీ క్రిస్టియన్ బ్రాండ్ కాస్ట్‌లీ పెరఫ్యూమ్.

ఆ కారులో ఒకసారి కూర్చోవాలనిపించి దగ్గరకెళ్తే అప్పుడే లోపల్నుంచొచ్చిన దాని ఇప్పటి ఓనర్ అర్జంటు పనున్నట్టు సార్ట్ చేసుకునెళ్లిపోయేడు. దూరమైపోతున్న కారుని చూస్తా అదొలాగయిపోయిన మనసుతో అలా గుండిపోయేడు.

ఈలోగా జేబులో ఫోన్ మోగితే తీసుకుని చూసేడు.

రాంగ్ నెంబర్.

మొన్నటిదాకా తెగమోగిన ఫోను ఇప్పుడు కిక్కురు మనడం లేదు.

స్నేహితులైన పడాల నాగిరెడ్డి, సలాది సుర్నాణా, చప్పిడి ప్రభాకరం, మల్లిడి ఆదిరెడ్డీ లిఫ్ట్ చెయ్యడం లేదు. కొందరైతే నెంబర్ బ్లాక్ చేసేసేరు.

సక్సెస్ లేకపోతే ఇంత నీచంగా చూస్తారా? ఇంత దారుణంగా ప్రవర్తిస్తారా? జీవితంలో ఇంతకుముందు చూడని అనుభవాలివన్నీ.

ఆలోచిస్తా నడుస్తున్న తన పక్కనించే వెళ్లిన ఆ హోండా కారు పదడుగులవతల సడన్ బ్రేక్‌తో ఆగింది.

అద్దం కిందికి దిగేకా తల బయటపెట్టినా మనిషి, "హలో," అన్నాడు.



'ఎవరా?' అని చూస్తే సూరెడ్డిగారి సాంబులు రెడ్డి.

హమ్మయ్య నిజమైన ఫ్రెండంటే ఈడే పనిగట్టుకుని ఆగి పలకరించేడు అనుకుని పరుగెట్టుకుంటా దగ్గరకెళ్తే, "రాజమండ్రీ చెరుకూరి వీర్రాజు కళ్యాణమంటపంలో మన సుధాకర్‌గాడి సిస్టర్ పెళ్లి. నీకు రాలేదా ఇన్విటేషనూ?" అన్నాడు సాంబులు.

"లేదే."

"ఫ్రెండేగదా ఇన్విటేషన్ రాకపోతే ఏంటీ వచ్చేద్దూ," అంటుంటే డోర్ దగ్గరకి రాబోయినా గోపాలకృష్ణతో, "నేను ఊబలంకలో ఇంకో ఇద్దర్ని ఎక్కించుకోవాలి... నువ్వేదో లాగొచ్చెయ్... నువ్వు పొనియ్‌రా ఎదవా," అంటా డ్రైవర్ మీద అరవడంతో జాయ్‌మంటా కదిలినా కారునే చూస్తా, 'అన్నీ పోయినోడ్నిలాగ చూస్తారన్న మాట,' అనుకుంటా బస్టాండ్‌వేపు నడవడం మొదలెట్టేడు.

❊

వాడపల్లి వంతెన దాటినా రాజమండ్రి బస్సు లొల్ల లాకుల వేపెళ్తుంటే ఎడంపక్క నుండే నారింజరసం బళ్లు గుర్తుకొచ్చినియ్యి. వీర్రాజు పిండే నారింజరసం అమృతమే అనుకోవాలి.

అలా అనుకుంటుండగా ఆవులమంద అడ్డురాడంతో స్లో అయ్యింది బస్సు. దూరంగా చూస్తే నారింజరసం బళ్లు.

బస్సు దగ్గరకొచ్చేకా కిటికీ దగ్గర కూర్చున్న తనని చూసిన వీర్రాజు, "అయ్యబాబోయ్ మీరేంటండి అబ్బుగారూ? బస్సులో ఎళ్తన్నా రేంటీ? ముందు దిగండి రసం కలిపిత్తాను," అంటా అరిచేడు.

"పెళ్లికెళ్తన్నాను వీర్రాజూ," అన్నాడు గోపాలకృష్ణ.

"ముందు దిగండి, రసం తాగేకా వెనకాలొచ్చే బొబ్బర్లంక బస్సులో వెళ్దురుగాని," అన్నాడు.

పొద్దుట్నుంచీ మాటాడినోళ్లందరి మాటలకంటే ఆ వీర్రాజు మాటలు గోదాట్లో నీళ్లలాగనిపించడంతో గబగబా కిందికి దిగిపోయేడు.

సగానికి కోసిన ఆ వాకాడ నారింజకాయ పెచ్చుని ఆ దళసరి గాజుగ్లాసు అంచుమీద నొక్కి రసం లాగినా వీర్రాజు పంచదారతో పాటు పిసరంత ఉప్పుకారం కూడా గమ్మత్తైన పాళ్లలో వేసి కలుపుతాడు. ఆ పాళ్ల మహిమ వల్లనుకుంటాను గమ్మత్తైన రుచి. ఇప్పుడు కూడా అలాగే కలిపిస్తా, "మీరెప్పుడూ రెండు గ్లాసులు తాగుతారు గదా?" అంటా రెండోగ్లాసు రసం కలిపే పనిలోబడ్డ వీర్రాజు, "అవునండి అబ్బుగారూ మీరెప్పుడూ వెళ్లేది కార్లోగదా? ఇయ్యాళ బస్సులో వెళ్తన్నారేంటీ చిత్రంగా?" అన్నాడు.

నవ్వేసిన గోపాలకృష్ణకి ఆ మనిషితో నిజం చెప్పాలనిపించి, "అన్నీ పోయినియ్యి వీర్రాజూ," అన్నాడు.

ఓ పక్కనించి రసం పిండుతానే ఆకాశంలోకి చూసినా వీర్రాజు, "ఏడు వారాలపాటు మన వాడపిల్లి వెంకటేశ్వరుడి దర్శనం చేసుకున్నాకా లాస్ట్ ఏడో శని వారంలో మీకు కావల్సింది కోరుకోండి. అర్జంటుగా ఇచ్చేస్తాడా వెంకన్నబాబు," అన్నాడు.

"అవునా?" అన్నాడు గోపాలకృష్ణ.

"ఆ శనివారం ఆ వాడపల్లి వెంకన్నబాబు గుడికి ఎక్కడెక్కడ్నించో వస్తున్న భక్తులు డబ్బెవేలకి తేల్తున్నారు. నాతో చెప్పించడానికి మిమ్మల్నా బస్సులోంచి దించేడా వాడపల్లి వెంకన్నబాబు అనిపిస్తుంది," అన్నాడా వీర్రాజు.

ఆ నారింజరసమంత రుచిగా వున్నాయా వీర్రాజు చెపుతున్న మాటలు. ఇప్పుడింకో బస్సు పట్టుకుని ఆ రాజమండ్రీ కళ్యాణమంటపంలో జరిగే పెళ్లికెళ్లటం, అక్కడి జనం తనని చూసి అవమానిస్తా మాటాడ్డం ఊహించుకున్న గోపాలకృష్ణ వద్దులే అనేసుకుని వెంటనే ఆ వాడపల్లి వెంకన్నబాబు గుళ్లోకెళ్లే ఆలోచనల్లో పడ్డాడు.

❊

వాళ్ల రావులపాలెంనించి ప్రతి శనివారం నడుచుకుంటా ఊబలంక వూళ్లో కోటసత్తెమ్మ గుడి దాటేకా వచ్చే వంతెన మీంచి ఏటిగట్టెక్కి వాడపల్లిలో ఆ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో కెళ్లొస్తుండగా ఆ వారం గోదారి రేవులో తగిలిన ఒక సాధువు ఏ పరిచయం చేసుకోకుండా, ముందూ వెనకా ఏం మాటాడకుండా, "నువ్వో పూజ చేస్తే నీకన్నీ ఫలిస్తాయి నీ బాధలన్నీ తీరిపోతాయి," అన్నాడు.

షాకయిపోతా అలాగుండిపోయిన గోపాలకృష్ణ ఏంటన్నాడు.

"నాగార్జునసాగర్ ఒడ్డున ఒక శివాలయం ఉంది. ఒకానొక దుర్ముహూర్తంలో ఒక పూజ చెయ్యాలి," అన్నాడా సాధువు.

"ఎలా చెయ్యాలి?" అన్నాడు గోపాలకృష్ణ.

"ముందు మూడు పిండి దీపాలు చేసి వాటిమధ్య నువ్వుల అన్నం, పెరుగన్నం, పప్పు అన్నం ఆ దీపాల మధ్యలో పెట్టి వెలిగించాలి. ఇటేపునించి అటేపుకీ, అటేపు నించి ఇటేపుకీ మూడుసార్లు దాటేకా ఒకో దీపం తీసుకుని కృష్ణానదిలో వదలాలి. తర్వాత, దానికి ఎగువలో వున్న దశలోకెళ్లి స్నానం చేసొచ్చేక శివాలయం లోపల దీపం వెలిగించేకా వెనక్కి చూడకుండా వెళ్లిపోవాలి."

వెంటనే నాగార్జునసాగరెళ్లి ఆయన చెప్పినట్టు చేసొచ్చినా గోపాలకృష్ణకి ఎలాంటి ప్రయోజనమూ కనిపించలేదు.

కొన్ని రాత్రుళ్లు కొన్ని పగళ్లు చాలా లోతులకెళ్లి ఆలోచించినా గొలుగూరి గోపాలకృష్ణారెడ్డి ఆ మర్నాడు తెల్లవారుఝామున వాళ్ల రావులపాలెం గోదారి మధ్యలో కెళ్లి మునిగి ఆత్మహత్య చేసేసుకుందారన్న చివరి నిర్ణయానికొచ్చేసేకా ఆ సరోజిని దగ్గర్నించి ఫోన్ కాలొచ్చిందా రాత్రిపూట.

❊

"నిన్న మా పెద్దాపురం వచ్చిన సాంబులురెడ్డిని మీ గురించడిగితే నేను తట్టుకోలేనంత దారుణంగా చెప్పేడు. వెంటనే మీకు ఫోన్ చేస్తే ఆత్మహత్య చేసుకోబోతున్నా

నంటా నా గుండెల్లో పేల్చేరు... అయితే నా మాటకి విలువిచ్చి నా కోసం ఆగినందుకు చాలా థ్యాంక్స్," అందా సరోజిని.

"సరే... నన్నెందుకాగమన్నావో చెప్పు?" అన్నాడు గోపాలకృష్ణ.

"ఎక్కడ పారేసుకున్నావో తిరిగి అక్కడే ఏరుకోవాలంట."

"ఆ సంగతి నాకూ తెల్సుగానీ మళ్లీ ఇప్పుడు వ్యాపారం చేద్దామంటే అర్ధణాబిళ్ల లేదు నా దగ్గర."

"మీ వ్యాపారానికి పెట్టుబడి నేను పెడతాను."

"ఏమిటీ!!!"

"కంగారు పడిపోకుండా నాకిది చెప్పండి. మీ లైఫ్‌లో మొట్టమొదట ఎక్కడ మొదలెట్టారీ రొయ్యల చెరువుల వ్యాపారం?"

"తుని దగ్గరున్న నక్కపల్లి ప్రాంతాల్లో."

"మళ్లీ అక్కడే మొదలెట్టండి."

"నిజమా!!!"

"ఇంక డిస్కషన్లొద్దు. డబ్బెంతైనా నేను పెడతాను, మరి మొదలెట్టండి," అంటా అదే విషయం మీద చాలా గట్టిగా మాటాడిందా సరోజిని.

❊

అదృష్టంకొద్దీ ఆ నక్కపల్లి ప్రాంతంలో లీజ్‌కి దొరికిన పదికరాల చెరువుల్లోనూ వనామీ అని కొత్తగా వచ్చిన రొయ్యల సీడ్‌తో వ్యాపారం మొదలెట్టినా గోపాల కృష్ణకి చాలా బాగా కలిసొచ్చింది క్రాపు.

అక్కడ్నించి సెకండ్ క్రాప్, థర్డ్ క్రాప్ అన్నీ... అన్నీ అద్భుతంగా కలిసొచ్చేసినియ్యి.

అదంతా కళ్లతో చూస్తున్న సరోజిని, "వరదలొచ్చి మిమ్మల్ని ముంచేసినా నత్తరామేశ్వరం ప్రాంతాల్లో వందెకరాల చెరువులు దొరుకుతాయేమో చూడండి," అంది.

ఎంక్వైరీ చేసొచ్చిన గోపాలకృష్ణ, "నూట పాతిక ఎకరాల చెరువులు లీజ్‌కి రెడీగా వున్నాయి సరోజినీ," అన్నాడు.

"వెంటనే తీసుకుని మొదలెట్టేయ్యండి," అనేటప్పటికి మొదలెట్టేసినా గోపాలకృష్ణకి కలిసి రావడం ఇదే అన్నంత గొప్పగా రావడం మొదలెట్టిందా రొయ్యలపంట.



రెండో పంటా, మూడో పంటా కూడా అలాగే కలిసి రాడంతో మరి డబ్బే డబ్బు.

ఇవ్వడానికి అదంతా పట్టుకుని ఆ సరోజిని దగ్గర కెళ్తే జామిచెట్టు కొమ్మ వెనకాల చందమామలాగ నవ్వేసినా మనిషి, "మొట్టమొదట నేను పెట్టుబడిగా ఎంత డబ్బు పెట్టేనో అదే నాకు తిరిగియ్యండి. లాభాలుగా వచ్చింది నాకు వద్దుగాక వద్దు," అంది.

"ఏంటీ!!!"

"చెప్పిందే ఎన్నిసార్లు చెప్పించుకుంటారు. మీకు పెట్టుబడిగా ఎంతిచ్చానో అంతే మొత్తం ఏ వడ్డీ లేకుండా నాకిచ్చెయ్యండి... అంతే," అనేసింది.

ఆ మనిషి చెప్పినట్టు చేసి తిరిగొచ్చేసినా గొలుగూరి గోపాలకృష్ణారెడ్డి తన పూజగదిలో వున్న దేవుళ్ల పటాలన్నీ వాళ్ల రావులపాలెం గోదారి మధ్యలో కలిపేసొచ్చేకా ఒకే ఒక్క ఫొటోని మాత్రం తన పూజగదిలో పెట్టుకుని, ఆనాటినించి ఈనాటిదాకా ఆ ఫొటోకే పూజలు చేస్తున్నాడు.

అది...

సరోజిని ఫొటో.

❊



❖ ఎ. జగన్నాథశర్మ

సమర్పణ

కార్తీకంలోనే సంగాన్ని సందర్శించాలి. ఆ తీర్థం బాగుంటుంది. అక్కడి నదిలో స్నానంచేసి, శివుణ్ణి దర్శించుకుంటే... చేసిన పాపాలన్నీ పోతాయనేది అమ్మ. అది నిజం అవునో కాదో నాకు తెలియదుగాని, అక్కడి నదీస్నానం, వేడివేడి సత్రం భోజనం, అక్కడి చలిని తట్టుకునేందుకు మఫ్లరూ, స్వెట్టరూ ధరించడం అంటే నాకు చాలా ఇష్టం. జేబుల్లో చేతులు పెట్టుకుని సాయంత్రంవేళ సంగం బజార్లు తిరగడం అంటే... బ్రహ్మానందాన్ని అనుభవించడమే! చలిమంటలూ, భజనలూ, ప్రసాదాలూ, గంజాయి దమ్ములూ... సంగం క్షేత్రం చూడముచ్చటనిపించేది.

చిన్నప్పుడు కార్తీకం నెలరోజులూ పిల్లలందరం సంగంలోనే గడిపేవాళ్లం. అగ్రహారానికి దగ్గరది. శని వారం సాయంత్రం సంగానికి చేరుకునేవాళ్లం. ఆది వారం అంతా అక్కడే గడిపేవాళ్లం. సోమవారం సాయంత్రం ఇళ్లకు చేరేవాళ్లం. ఇళ్లలోనూ, స్కూళ్లలోనూ అంతా సంగం కబుర్లే చెప్పుకునేవాళ్లం. అక్కడి ఉసిరి కాయలను తిని, నీరు తాగితే... అమృతపానమే!

టెన్త్ క్లాస్ వరకూ సంగంలో బుర్రకథలూ, రికార్డింగ్ డాన్స్‌లూ, 16 ఎం. ఎం. సినిమాలంటే మోజు ఉండేది. ఇంటర్‌కి వచ్చేసరికి మోజు తగ్గింది. గర్ల్ ఫ్రెండ్సంటే... మోజు పెరిగింది. ఓణీలూ, శాలువాలూ కప్పుకుని, సంగంలో సిగ్గుపడే అమ్మాయిల వెంటపడేవాళ్లం అంతా.

కుర్రవాళ్లం ఎవరికి వారు ప్రత్యేకంగా ఉండే వాళ్లం. చమత్కారంగా మాట్లాడేందుకు ప్రయత్నించే వాళ్లం. నాకేమిటి? నేనేదయినా సాధించగలను. నాకు తిరుగులేదు అనుకునేవాళ్లం. అదంతా టీనేజ్‌లో భాగం అని ఇప్పుడు తెలిసింది. అప్పుడు తెలియనితనంతో తుళ్లి



పడేవాళ్లం. ఎంతకైనా తెగించేందుకు సిద్ధపడేవాళ్లం. రూపుదిద్దుకుంటున్న వ్యక్తిత్వానికి సొబగులద్దేవాళ్లం.

ఎందుకు నవ్వేవాళ్లమో తెలియదు. ఎందుకు ఏడ్చే వాళ్లమో తెలియదు. పెనుదుఃఖంలో పగలబడి నవ్వడం, మహదానందంలో వలవలా ఏడవడం ఒక్క టీనేజ్‌కే చెల్లింది.

సంగంలో, నదిలో, డింగీలో శారదతోపాటుగా ఆవలి ఒడ్డుకి వెళ్తున్నాను. నేనేదో చెబుతున్నాను. శారదేదో వింటోంది. చెప్పడంలో నాకూ, వినడంలో ఆమెకూ ఎలాంటి ఆసక్తీలేదు. ఇద్దరికీ ఏదో కావాలని పిస్తోంది. అదాటుగా శారద నన్ను దగ్గరగా లాక్కుంది. తనతోపాటుగా నన్నూ శాలువాలో దాచింది. ఒక్కక్షణం నాకేదీ అర్థంకాలేదు. తర్వాత శాలువాను కొంచెం పైకెత్తి చూస్తే... ఎదురు డింగీలో స్నేహితులు సహా శారదా వాళ్ల బాబాయి వస్తూ కనిపించాడు. అమ్మో అనుకున్నాను. ఎత్తిన శాలువాను కిందికి దించేశాను.

శాలువాలో నా ఉచ్ఛ్వాస నిశ్వాసలు శారదకూ, శారద ఉచ్ఛ్వాస నిశ్వాసలు నాకూ గట్టిగా వినవస్తున్నాయి. కళ్లూ కళ్లూ కలుసుకున్నాయి. ముక్కూ ముక్కూ రాసుకున్నాయి. అంతే! నా పెదవులు శారద అందుకుందా? లేక శారద పెదవులు నేనందుకున్నానా? తెలియదు. ఇద్దరం పెనవేసుకుపోయాం. నా ఎముకల్లో అప్పుడు అగ్ని ప్రవహించింది. నా ఆత్మ చన్నీటిస్నానం చేసినట్టయింది. నా శరీరంలోని ప్రతి అణువూ నక్షత్ర ధూళితో నిండినట్టయి, నిలువెల్లా వెలిగిపోయాను. వణికి పోయాను. డింగీ బ్యాలెన్స్ తప్పిందేమో! దానిని నడిపే కుర్రాడు కేకలేశాడు.

"సర్దుకుని కూకోండయ్యా!

"మీకే సెబుతోంది!

"సరిగా కూకోండి!"

ఆసరికి నేనూ, శారదా తేరుకున్నాం. స్వర్గ ద్వారాలు మూసుకుపోవడంతో, శాలువా తొలగించాం. ఆవలి ఒడ్డుకు చేరుకున్నాం. అక్కడ ఇద్దరం పెద్దగా మాట్లాడుకున్నది లేదు. ఒకరినొకరు చూస్తూ గడిపాం, అంతే! చీకటి పడుతుంటే... ఇటు ఒడ్డుకు చేరుకున్నాం. అగ్రహారానికి బయల్దేరాం.

శారద మా బంధువుల అమ్మాయి. నాకు వరుస అవుతుంది. ఇద్దరం ఇంటర్ ఎంపీసీ విద్యార్థులం.

ఆ రోజు ఎందుకో... శారదే సంగానికి వెళ్దాం, రమ్మంది. సరేనని వెళ్లాను. వెళ్లినందుకు నిధినిచ్చి పంపింది. ప్రేమించిన వ్యక్తి జ్ఞాపకం అయినప్పుడు... ఆ జ్ఞాపకం కొన్నాళ్లకు నిధిగా మారుతుందన్నది నాకిప్పుడిప్పుడే తెలుస్తోంది. మొదటి ముద్దు జీవితాంతం మరచిపోలేం. దాని ప్రత్యేకత దానిదే! దానిని దేనితోనూ సరిపోల్చలేం. ఆ అనుభూతి ఎలాంటిదో చెప్పమంటే... చెప్పడం కష్టం. నేలమీద నిల్చుని, ఆకాశంలోని నక్షత్రాన్ని చూస్తూ, అదెంత దూరంలో ఉన్నదీ అంచనా కట్టడం అంతటి కష్టం.

నా గాయాలను ముద్దుపెట్టుకున్న అనంతరమే నా పెదవులు అందుకోవాలి ఎవరైనా. నా తెలివితక్కువ తనాన్ని ప్రేమించేవారు, నా బాధని తన బాధనుకునే వారు, నా అమాయకత్వాన్ని అనుక్షణం సెలబ్రేట్ చేసుకునేవారే నన్ను ముద్దుపెట్టుకోవాలి అనుకునేవాణ్ణి. శారద అందుకు తగినది. తానందుకే నన్ను ముద్దుపెట్టుకుంది.

దోసిళ్లతో జ్ఞాపకాలను తలకెత్తుకుంటూ, మళ్లీ ఇన్నాళ్లకు సంగానికి చేరుకున్నాను.

అప్పటికంటే ఇప్పుడు భక్తులు పదింతలయ్యారు. నదిలో డింగీలు పుంజుకున్నాయి. పడవలు కూడా నడుస్తున్నాయి. బజార్లు పెద్దవయ్యాయి. హోటళ్లు వెలిశాయి. సత్రాలు కూడా లెక్కకు మిక్కిలి అయ్యాయి. కులానికి ఓ సత్రం ఏర్పడింది. ఎక్కడపడితే అక్కడ అన్నదానాలూ, వస్త్రదానాలూ జరుగుతున్నాయి. నదికిప్పుడు హారతిస్తున్నారు. సాయంత్రం ఆరుగంటల నుంచి రాత్రి ఎనిమిదివరకూ హారతిపడుతున్నారు. చూడచక్కని దృశ్యం అంటున్నారు దానిని. హారతిచ్చే చోటుని 'శివప్రియ రేవు' అని వ్యవహరిస్తున్నారు.

చిన్నప్పుడు శివుణ్ణి దర్శించేందుకు రూపాయి టిక్కట్టుంటే... ఇప్పుడు మూడువందలు రూపాయలు తీసుకుంటున్నారు. మూడువందల టిక్కట్టుకయితే ప్రసాదంగా రెండు లడ్డూలు ఉచితంగా ఇస్తారట!



మూడువందల టిక్కట్టు తీసుకుని, క్యూలో మధ్యాహ్నం రెండు గంటలకు నిల్చున్నాను. సాయంత్రం ఆరున్నర గంటలకు దైవదర్శనం అయింది. ప్రసాదం లడ్డూలు తీసుకుని, హారతిని చూసేందుకు శివప్రియ రేవుకి చేరుకున్నాను. అక్కడి పావంచాలమీద కూర్చున్నాను. ప్రసాదం కళ్లకద్దుకుని, స్వీకరించాను. ఎవరో వచ్చి నా పక్కన కూర్చున్నారింతలో.

"ఎలా ఉన్నావయ్యా?" పలకరించింది పక్కన కూర్చున్నవ్యక్తి.

ఎవరు? తిరిగిచూశాను.

శారద!!

పోల్చుకున్నాను ఆమెను. ఆనందాశ్చర్యాలు వ్యక్తం చేశాను.

"ఎప్పుడొచ్చావు?" అడిగింది.

"ఇండియాకా? సంగానికా?" అడిగాను.

సమాధానంగా నవ్వింది శారద.

"ఇండియాకి వచ్చి నెలపైనే అయింది. ఇక్కడ కయితే పొద్దునే వచ్చాను. నువ్వెప్పుడొచ్చావు ఇక్కడకి?" అడిగాను.

"అయిదేళ్లుగా ఇక్కడే ఉంటున్నాను. ఒక్కతే కూతురు. పెళ్లి చేసేశాను. అల్లుడుగారితో అమెరికా వెళ్లిపోయిందది. అమ్మాయి పెళ్లి అయిన అయిదారునెలల కనుకుంటాను, యాక్సిడెంట్‌లో మావారు పోయారు," అన్నది శారద.

"అరరె!" బాధపడ్డాను.

"అల్లుడూ, కూతురూ అమెరికా రమ్మని పిలవ లేదా?" అడిగాను.

"పిలిచారు. నేనే రానన్నాను. ఆఖరిరోజులు సంగంలో గడపాలనుకున్నాను. ఇక్కడ సత్రంలో ఉంటున్నాను. నెలకి పదివేలిస్తే చాలు! రాజభోగాలిక్కడ. హాయిగా ఉంది," అంది శారద.

"నీ పిల్లలూ, మీ ఆవిడా అంతా బాగున్నారా?" అడిగింది.

"బాగున్నారు. ఇద్దరు కొడుకులు. పెళ్లిళ్లు అయిపోయాయి. మనవలూ, మనవరాళ్లతో మా ఆవిడకు క్షణం కూడా తీరిక దొరక,"దన్నాను.

హారతి ప్రారంభం అయింది. దీపహారతి. భక్తి పాటలు పెద్దగా వినవస్తుంటే... నదికి హారతి పట్టారంతా. పువ్వులూ, అక్షతలూ వేసి, నదికి నమస్కరించారు.

హారతి ముగిసింది. భక్తులూ, పర్యాటకులూ చెదరిపోయారు. పావంచాలమీద నేనూ, శారదా ఉన్నాం అంతే!

"నేనెప్పుడైనా గుర్తొచ్చానా?" అడిగాను.

"రాలేదు. గతాన్ని తలచుకోవడం నాకూ, వెనక్కి తిరిగిచూడడం ఈ నదికీ మంచిదికాదు. ముందుకి వెళ్లడమే కర్తవ్యం," అంది శారద. నవ్వింది.

"నీ సంగతి ఏమిటి? నువ్వెప్పుడైనా నన్ను తలచుకున్నావా?" అడిగింది నన్ను.

సమాధానంగా ముందు నవ్వాను. తర్వాత అన్నానిలా.

"ఎప్పుడైతే సముద్రాన్ని నది కలిసిందో, అప్పుడది చనిపోతుంది. ప్రవహించడం దాని లక్షణం. ఒకొక్కరికీ ఒకొక్క ప్రత్యేక లక్షణం ఉంటుంది. దానిని కోల్పోతే అన్నీ కోల్పోయినట్టే! అలాగే ప్రేమలన్నీ పెళ్లితో పోతాయి."

"బాగుంది నీ వ్యాఖ్యానం," నవ్వింది శారద.

"ఉంటాను," అంది శారద.

వెనక్కి తిరిగి చూడకుండా వెళ్లిపోయింది.

జీవితం నవ్వుల్నీ, కన్నీళ్లనీ, జ్ఞాపకాలనీ దోసిళ్లతో ధారబోస్తుంది. కొన్నాళ్లకి కన్నీళ్లింకిపోతాయి. నవ్వులు వాడిపోతాయి. జ్ఞాపకాలు మాత్రం మాసిపోవు. ఈ సంగతి నాకూ, శారదకూ తెలుసు. తెలిసినా... అబద్ధాలాడాం. అయ్యయ్యో అనుకున్నాను. బాధపడ్డాను.

పావంచాలు దిగి, నదికి దగ్గరగా వెళ్లాను. ప్రవహిస్తున్న నదిని చేత్తో స్పృశించాను. సరసరమంటూ వెళ్లిపోయింది నీరు. వెళ్లిపోయిన నీరు తిరిగిరాదు. అలాగే ఇంతకుముందు స్పృశించిన నీటిని మళ్లీ స్పృశించడం ఎవరివల్లాకాదు. అందుకే అంటారు, ఏ నదిలోనూ ఏ వ్యక్తీ రెండుసార్లు స్నానం చెయ్యలేడని. ఎందుకో ఏడుపొచ్చింది. నా వంతుగా నదికి రెండు కన్నీటిబొట్లు సమర్పించాను. ❋

KALAVEDIKA

TELUGU ASSOCIATION OF NORTH AMERICA, INC
TANA
Est. 1977
www.tana.org

SAVE THE DATE

DEC 5TH 2026

SEATING STARTS AT 4 PM

SHIVA SHAMBHO SWAYAMBHO

PRODUCED BY

కళావేదిక

COLLABORATING WITH

ఉత్తరే అమెరికా తెలుగు సంఘము

TELUGU ASSOCIATION OF NORTH AMERICA

COMING TO PENNSYLVANIA

LOCATION :

FUGETT MIDDLE SCHOOL500
ELLIS LNWEST CHESTER, PA 19380



చుక్క అరటి పండు

❊ వేంపల్లె షరీఫ్



కడప జిల్లాలో పుట్టిన వేంపల్లె షరీఫ్ మొదటి కథ జీపాచ్చింది 2003 ఆంధ్రజ్యోతి ఆదివారం అనుబంధంలో అచ్చయ్యింది. దాదాపు నలభై కథలు రాసారు. జుమ్మా, టోపీజబ్బార్ కథాసంపుటాలు, పిల్లల కథలతో తియ్యని చదువు కథాసంపుటాన్ని ప్రచురించారు. జుమ్మా కథాసంపుటికి 2012లో కేంద్ర సాహిత్య అకాడెమి యువ పురస్కారం లభించింది. చోంగా రోటీ, కథామినార్, యువ కథా సంకలనాలకు సంపాదకత్వం వహించారు. వృత్తిరీత్యా జర్నలిస్టు.



ప్రొద్దుటూరు శివాలయం సెంటర్ దగ్గర తోపుడు బండి పెట్టుకుని 'డజన్ ఇరభై... డజన్ ఇరభై' అని అరుస్తున్నాను. నిజానికి అలా అరవడానికి మొదట కొంత సిగ్గు పడ్డాను. తర్వాత్తర్వాత అలవాటైపోయింది. ఇప్పుడు అందరికన్నా గట్టిగా నేనే అరుస్తున్నాను. అరచి అరటిపళ్లు అమ్ముతుంటే మార్కెట్‌లో ఉన్నవాళ్లంతా 'ఎవరీ కొత్త పిల్లాడు?' అని చూశారు. అడిగిన వాళ్లందరికీ నేను నా వివరాలు కాకుండా నా ఆసామి 'అబ్బాస్ భాయ్' పేరు చెప్పాను.

"అబ్బాస్ భాయ్ కాడ జేరినావా? గట్టోనివి వున్న ట్టుండావే," అన్నారంతా.

ఆనందపడ్డాను.

నేను ఇంటర్మీడియెట్ చదివాను. డిగ్రీకి డబ్బులు నహీ. సెలవుల్లో ఏదో ఒక పనిచేసి డబ్బులు సంపా దించాలని ప్రొద్దుటూరు వచ్చాను. ఇక్కడైతే మేనమామ ఉన్నాడు. అతన్ని పట్టుకుని ఏదైనా పనిలో చేరొచ్చు. ఉండూరులో ఏ పని అంటే ఆ పని చేయలేం. 'నిమ్మ కాయల రాజా కొడుకు సూడబ్బా... ఎట్ట బతికినాడు... ఏం జేచ్చాండాడు?' అని అందరూ అంటారని భయం. అదే ఈ టవున్లో అయితే తెలిసినోళ్లు పెద్దగా ఉండరు. ఏ పనైనా సరే చేసి నాలుగు రూపాయలు సంపాదిం చొచ్చని ఆశ.

మామ– మాబ్బాషకు మాత్రం ఇదేం పట్టలేదు. పొద్దున్నే తనతోపాటు ఆటో వెంట తీసుకెళ్తాడు. మైదుకూరు రోడ్డులోని ఆర్టీసి బస్టాండు దగ్గర్నుంచి గాంధీరోడ్డులోని స్టేట్ బ్యాంకు వరకు ఆటోను చక్కర్లు కొట్టిస్తాడు. నేను ఆటో ఎక్కిన ప్యాసింజర్ల దగ్గర్నుంచి చిల్లర వసూలు చేసి లెక్కపెట్టి మామకు ఇస్తుంటాను. మధ్యలో చాలా కబుర్లు సాగుతాయి. నన్నారి షర్బత్‌లు కడుపులోకి సల్లగా దిగుతాయి. నాలుగు ట్రిప్పులు వేశామో లేదో మధ్యాహ్నం అయిపోతుంది. అన్నానికి ఇంటికి వస్తూ దారిలోనే 'ప్యారీ ఖాలాబీ' అంగట్లో వేడివేడిగా అలసొంద వడలు కొంటాడు మామ. అప్పటికే, అంతే వేడిగా ఇంట్లో వంట చేసి రెడీగా ఉంచుతుంది నానీమా.

ఆమెకు కళ్లు సరిగా కనబడవు. శుక్లాలు. డాక్టర్ దగ్గరికి తీసుకెళ్లి ఆపరేషన్ చేయించాలి. ఇవ్వాళ, రేపు అంటూ వాయిదా వేసుకొస్తున్నాడు మామ. పైకి అదేమీ కనిపించకుండా నవ్వుతూనే అన్నంలోకి అడ్డం వచ్చిన పొడవాటి తెల్ల వెంట్రుకలను, నల్లటి రాళ్లను ఏరి పడేసి ప్లేటు ఖాళీ చేస్తాడు. మామను చూస్తూ నేనూ!

అసలే అంతంత మాత్రంగా ఉన్న సంసారం. ఈ వయసులో నానీమాకు మామకొక్కడికి వండి పెట్టడమే కష్టం. మళ్లీ నేనూ మెడకు డోలులాగ తగులుకున్నాను. నోరు తెరిచి నన్ను వెళ్లిపొమ్మని చెప్పనూలేదు, అలా అని భరించనూ లేదు. ఆ బాధంతా ఆమె ముఖంలో కనబడుతూనే ఉంటుంది. నాకు మరో దారి లేదు కదా. మరీ నానీమాకు ఎదురెళ్లి ఆమెను బాధ పెట్టకుండా పక్కపక్కనే మామ వెంట దొంగలాగ తిరుగుతూ కాలం గడుపుతున్నాను. అప్పటికే వచ్చి వారం రోజులైంది. ఇక కుదర్దని ఆరోజు మధ్యాహ్నం నోరు తెరిచి అడిగేశాను మామని.

"మామూ...! నన్ను యాడైనా పనిలో జేర్పించు. ఫీజు లెక్క సంపాయించుకుని ఎల్లిపోతాను."

మామ కోపగించుకున్నాడు.

"సదువుకునే పిల్లోనివి అన్నీ వదిలేసి పనిలో జేరతాను అంటావా? ఇబ్బుదేం తక్కువైంది వాయ్ నీకు. నాలుగు దినాలుండు. రెండు రూపాయలు మిగల్ని. ఎంతో కొంత ఇచ్చి పంపిచ్చా. పోయి ఫీజు కట్టు కుందువు," అన్నాడు.

నాకు కళ్లలో నీళ్లు తిరిగాయి.

"నీకే ఉసి లేదు. రోజూ అన్నానికి, సంగటికే తక్కువైతాందని నానీమా గోల పెడతాంది. ఇంగ మల్లా నువ్వు నాకు మిగిలిచ్చి ఇయ్యాలంటే అయ్యేపనేనా?" అన్నాను మొహమాటం లేకుండా.

మామ నన్ను గట్టిగా హత్తుకున్నాడు. "అది గుడక నిజమేగానీ, నీకెందుకు నేనుండాను గదా..! రెండు దినాలు తట్టుకో," అన్నాడు భరోసాగా.

నేనేం మాట్లాడలేదు.

కాసేపు ఫ్యాను కింద చాప వేసుకుని పడు కున్నాము. అలా కునుకు పట్టిందో లేదో నానీమా గోల పెడుతూ వచ్చింది.

"ఇట్టయితే సంసారాలు అయితాయా? ఒరేయ్ బాషా లెయ్యిరా. పొద్దుపోతాండాది. పోయి పని చూసు కోరా..." అని గద్దించడం మొదలుపెట్టింది.

"లేచ్చాండాలేమ్మా. ఎండ పొద్దున గిరాకీలు యాడ వుంటాయి సెప్పు? ఇబ్బుడెవురూ వుండరు రోడ్లమింద. అసర్ నమాజు అయినాక పోతాలే..." అన్నాడు మామ.

నానీమా వినలేదు.

"ఇట్ట జేచ్చాడు నాబట్ట. ఇంకేం బర్కత్ ఉంటాది కొంపలో. ఒక పొద్దు ఆటో సరిగ్గా ఏచ్చే మరో పొద్దు ఏయడు. సంపాయిచ్చిందంతా ఆ ఆటో బాడుగకి, పెట్రోలుకు, టీలకు, బీడీలకే సరిపాయ. ఇంగేం మిగుల్తాది లెక్క. ఇట్టయితే యీడేం గడ్డకొచ్చి సచ్చాడు."

ఆమె వదిలేలా లేదని తేల్చుకున్నాక చాపమీది నుంచి లేచాడు మామ. గబగబా బాత్రూముకు వెళ్లే సొచ్చి, ముఖమ్మీద నీళ్లు చల్లుకుని, అద్దం ముందు నిలబడి తల దువ్వుకుని కనీసం వెళ్లొస్తా అని కూడా చెప్పకుండా దండెమ్మీదున్న ఖాకీ చొక్కాను భుజమ్మీద వేసుకుని ఆటో తీసి బయటపడ్డాడు. మామతోపాటు నేను.

మామ ఆటోను నేరుగా ఇరానీ ఛాయ్ హోటల్ దగ్గర ఆపాడు. చెరో టీ చెప్పాడు. మెల్లగా టీ చప్పరిస్తూ, "ఈ ఎండకు యాడుంటాయి రా... గిరాకీలు? ముసల్ది పానం తీచ్చాండాదని బయటికి వచ్చినా అంతే..." అన్నాడు.

నేనేం మాట్లాడలేదు, నేనూ టీ చప్పరిస్తూనే ఆలోచనలో పడ్డాను.

నానీమా, మామ గురించి చెప్పిందంతా నిజమే. మామ ఎందుకో ఆటోను ఇష్టంగా తోలుతున్నట్టు ఉండడు. తోలకపోతే ఇల్లు నడవదు కాబట్టి గత్యంతరం లేక తోలుతున్నట్టు ఉంటుంది. నాలుగు ట్రిప్పులు తిప్పి నాలుగు రూపాయలు రాగానే ఎక్కడో ఒకచోట ఇదిగో ఇలాగే టీ బంకు దగ్గర కూర్చుని గంటసేపు పేపర్ చదువుతాడు.

మామకు సినిమా వార్తలంటే ఇష్టం. ఏయే సినిమాలు వచ్చాయి? ఏయే సినిమాలు రాబోతున్నాయి? ఏ సినిమాలో ఎవరు హీరో... హీరోయిన్లు! ఎందులో పాటలు బాగున్నాయి వంటి పిచ్చిలో కొట్టుకు పోతాడు. అప్పుడప్పుడు నాక్కూడా తన దగ్గర మంచి సినిమా కథలు ఉన్నాయని చెప్పడం మొదలుపెట్టి గంటల తరబడి చర్చిస్తాడు.

ఇలా అయితే అతనికి నాలుగు రూపాయలు మిగిలేది ఎప్పుడు? అందులోంచి మిగిలించి మళ్లీ నాకూ ఓ రెండు రూపాయలు ఇచ్చేదెప్పుడు? మామ పైకి ఎంత ధైర్యం చెబుతున్నా నాకు మాత్రం లోపల నమ్మకం కుదర్డంలేదు. ఎందుకైనా మంచిదని మళ్లీ ఒకసారి నసుగుతూ అన్నాను.

"మామూ... నాకు ఈడేం బాగుండటం లేదు. ఏదైనా పనిలో జేరిపిచ్చే వుంటా. ల్యాకంటే వూరికి ఎల్లిపోతా," అన్నాను కరాఖండిగా.

మామకు నా సమస్య తీవ్రత ఏంటో అర్థమై నట్టుంది. కాసేపు సీరియస్‌గా ముఖంపెట్టి ఆలోచించి, "సరేలేరా... సెప్పినా గదా! రెండు దినాలు తట్టుకో, నిన్ను పనిలో జేరిపిచ్చా, నాది పూచి," అని గట్టిగా పలికి టీ బంకు దగ్గర్నుంచి లేచాడు.

ఆటో యాధావిధిగా బస్టాండు – స్టేట్ బ్యాంకు మధ్య రౌండ్లు కొట్టడానికి బయల్దేరింది.

రెండు రోజుల తర్వాత అన్నట్టుగానే మామ అరటి పళ్ల మండీ ఉన్న అబ్బాస్ భాయ్‌కి నన్ను అప్పగించాడు. "సదువుకునే పిల్లోడు. వాడి టయం బాగాలేక యీడికి వొచ్చినాడు. ఏం పని జేచ్చాడో చేయించుకో అన్నా..." అని చెప్పి అక్కడ ఒక నిమిషం కూడా ఉండకుండా వెళ్లిపోయాడు.

అబ్బాస్ భాయ్‌ని చూశాను. పొడుగ్గా, మరకలు అంటిన పసుపచ్చ జుబ్బాలో వంగిపోయి ఉన్నాడు. అతని తెల్లగడ్డం మాసిపోయి ఉంది. మనిషి సన్నగా ఉన్నా కాళ్లూ చేతులు హుషారుగా ఆడిస్తున్నాడు. కళ్లు చలాకీగా, పెద్దగా ఉన్నాయి. అప్పుడు నాకు తెలియ లేదు కానీ అరటిపళ్ల వ్యాపారంలో ఆ చుట్టుపక్కల అతనే ఫేమస్.

ప్రతిరోజూ ఉదయం చీకట్లోనే అతని దగ్గరికి కొంతమంది కుర్రాళ్లు వస్తారు. వచ్చి రావడంతోనే పక్కనే స్టాండులో నిలబెట్టి ఉన్న తోపుడుబండ్లలో నుంచి తమకు అలవాటైందేదో ఒక దాన్ని తీసుకొచ్చి మండీ ముందు పెడతారు. రాత్రే లైటుగా మందుకొట్టి మాగపెట్టిన అరటి పళ్ల హస్తాలను నేను ఒక్కొక్కటిగా లెక్కపెట్టి బండ్లకు ఎత్తాలి. బండికి వెయ్యి పండ్ల చొప్పున వేసి పంపు తుండాలి. అదీ నా డ్యూటీ.

అలా పది గంటలవరకు పని కొనసాగుతుంది. రోజుకు పది బండ్లకు పైనే పళ్లు ఎత్తాలి. తోపుడు బండి, అరటిపళ్లు రెండూ అబ్బాస్ భాయ్‌వే కాబట్టి ఇక ఆ కుర్రాళ్లు కేవలం భాయ్ చెప్పిన రేటుకు పళ్లు అమ్ముకుని తీసుకొచ్చి సాయంత్రానికల్లా డబ్బులు కట్టెయ్యాలి. అలా కాకుండా ఆలస్యం చేసినా, పళ్లు మిగిలించుకుని వచ్చినా భాయ్ వారికి కూలి ఇవ్వడు సరికదా మరుసటిరోజు నుంచి బండీ ఇవ్వడు, సరుకూ ఎత్తడు. దానికితోడు వాళ్లు ఇంకా ఏమైనా ఎక్కువ తక్కువలు చేస్తే వారిమీద బలప్రదర్శనకు కూడా వెనకాడ్డు. అంతా బావుంటే బావుంటుంది లేదంటే దానికి తగ్గ ట్రీట్‌మెంటే అతని దగ్గర ఉంటుంది. అందుకే వచ్చినోళ్లంతా ఒళ్లు దగ్గర పెట్టుకుని పనిచేస్తారు.

దానికి తోడు టయానికి కూలి గిడుతుంది. రోజు ఖర్చులు కూడా అరటిపళ్ల బండి మీదే వెళ్లిపోతాయి. ఇంకో ఉపయోగం కూడా ఉంది. ఒకవేళ పళ్లను ఎక్కువ రేటుకు అమ్ముకుని ఎవరైనా సొమ్ము చేసుకోవాలను కున్నా భాయ్ అడ్డు చెప్పడు. అయితే సాయంత్రానికల్లా పళ్లు అయిపోయి తీరాలి– అదొక్కటే కండీషను. ఎందుకంటే మరుసటిరోజుకు ఆ పళ్లు ఎందుకూ పనికిరావు, ఎవరికీ ఉపయోగపడవు.

వరుసగా నాలుగు రోజులు బండ్లకు పళ్లు ఎత్తే సరికి నాకు నడుములు పట్టేశాయి. అలవాటులేదు కదా శరీరమంతా జ్వరం కాసినట్టు ఉంది. ఒకరోజు ఎగ్గొట్టినా ఎక్కడ మాటొచ్చి పనికి చేటొస్తుందోనని అలాగే మొండిగా చేసుకుంటూ వెళ్లిపోయాను. ఒక వారంరోజుల తర్వాత ధైర్యంచేసి భాయ్ మంచి మూడ్‌లో ఉండగా మెల్లగా నోరు తెరిచి అడిగాను.

"భాయ్... నేను డిగ్రీ ఫీజు కట్టుకోవాల. నాక్కూడా బండి ఇచ్చి అరటిపండ్లు ఏసినావంటే సాయంత్రానికల్లా అమ్ముకోనొచ్చి నీ లెక్క నీకు కరెక్టుగా కట్టేస్తాను."

అతను ఒక క్షణం నావైపు గంభీరంగా చూసి మరో క్షణం ఎందుకో మెత్తగా నవ్వాడు. నాకు ఇక ఎక్కడ లేని ధైర్యం వచ్చింది. కుర్రాళ్ల బండ్లన్నింటికీ పళ్లు ఎత్తాక



చివర్లో స్టాండులోనే ఉన్న మరో తోపుడుబండిని తోసుకొచ్చి మండీ ముందు పెట్టుకున్నాను. గబగబా నా బండి మీదికి కూడా వెయ్యిపళ్లు లెక్కపెట్టి ఎక్కించుకున్నాను. భాయ్ ఎక్స్ మాదిరి ఉన్న ఇనుపకుర్చీలో కూర్చుని తమలపాకు నములుతూ అంతా చూస్తూనే ఉన్నాడు.

నేను బండిలో పళ్లు అన్నింటినీ చక్కగా అమర్చుకున్నాను. అయితే హస్తం అడుగు దెబ్బ తినకుండా పళ్లు బండిలో ఎలా పేర్చుకోవాలో ఒకటి, రెండు స్వయంగా సర్ది చూపించాడు అబ్బాస్ భాయ్. అరటి కత్తిని ఎలా ఉపయోగించాలో, వేలు తెగకుండా ఒంటి చెత్తోనే కాడల్ని ఎలా కత్తిరించాలో చూపించాడు. అంత మనిషి, నేను గౌరవించే మనిషి నాకోసం పళ్లను బండిలో సర్ది అన్ని విషయాలూ చెబుతుంటే నాకు లోపల ఎలాగెలాగో అయిపోయింది.

నేను అక్కడి నుంచి ఎంత త్వరగా బయటపడితే అంత త్వరగా పళ్లు అమ్ముకోవచ్చనే తొందర పెరిగింది. మరోవైపు, 'సాయంత్రానికి వెయ్యిపళ్లు అమ్మగలుగుతానా...' అనే భయం కూడా మొదలైంది. కాళ్లూ చేతులు పదురందుకున్నాయి. 'యా అల్లా...! నీ పేరు సెప్పుకుని ధైర్నం చేస్తాండా. భాయ్ కాడ మాట పోకండా సూడు సామి...' అని మనసులోనే వేడుకున్నాను. కొత్తవాణ్ణయినా... నన్ను నమ్మి ఇంత సరుకూ, బండి అప్పగించినందుకు భాయ్‌కి కూడా మనసులోనే కృతజ్ఞతలు చెప్పుకున్నాను.

పళ్లన్నీ సర్దుకోవడం అయ్యాక వెనక్కి తిరిగి చూడకుండా సరసరా నడుస్తూ, బండిని తోసుకుంటూ వచ్చి వీధుల్లో పడ్డాను. ఎవరైనా పళ్లు కొంటే వారికి చుట్టి ఇవ్వడానికి యర్రమునిరెడ్డి కాలనీ మొదట్లో ఉన్న ఒక పచారి కొట్టులో కొన్ని పాత పేపర్లు, ఒక దారపు ఉండను కొనుక్కుని సిద్ధంగా ఉంచుకున్నాను. మొదట, 'అరటిపళ్లుమ్మో... అరటిపళ్లు,' అని అరవడానికి కొంత బిడియపడ్డాను.

చదువుకున్న పిల్లవాణ్ని, మొదటిసారి ఇలా రోడ్డు మీదెక్కి పండ్లు అమ్మడం. ఎంత మొండి ధైర్యంతో ఉండాలనుకున్నా లోపల కొంత బితుగ్గానే ఉంది. 'అందరికీ కళ్లు ఉన్నాయిగా... కావాల్సిన వాళ్లు చూసి కొంటార్లే,' అనుకుని అరవకుండానే నడుస్తున్నాను. మెల్లగా బండిని తిప్పుకుని గాంధీ రోడ్డుకు వచ్చి, బిజిఆర్ కాంప్లెక్సు మీదుగా మార్కెట్ దారి పట్టాను. మామతో పాటు ఆటో వెంట తిరిగాను కాబట్టి నాకు ఆ దారులన్నీ కొట్టిన పిండే. మార్కెట్ దారిలోనే నాలుగైదు డజన్లు పళ్లు అమ్ముకుని వెళ్లి సెంటర్‌లో పడ్డాను.

అక్కడ అప్పటికే రెండు అరటిపళ్ల బండ్లు ఉన్నాయి. అవి అబ్బాస్ భాయ్‌వి అయితే కావు. వాటి దగ్గర నా ఈడు పిల్లలే పళ్లను అరచి అరచి అమ్ముతున్నారు. నన్ను చూసి మరింతగా అరవడం మొదలు పెట్టారు. జనం కూడా వాళ్ల అరుపులకు ఆకర్షితులై అటే వెళ్తున్నారు. వాళ్ల బండ్ల దగ్గర గుంపుకట్టి పోటీలు పడి కొంటున్నారు. నా దగ్గరికి మాత్రం ఎవరూ రావడం లేదు. దుఃఖంగా అనిపించింది. ఎక్కడ్నుంచి వచ్చిందో ఉక్రోశం కడుపులోంచి తన్నుకు వచ్చింది. పిచ్చిపట్టిన వాడిలాగ నేనూ ఆటోమెటిగ్గా అరవడం మొదలు పెట్టాను.

'డజన్ ఇరభై... డజన్ ఇరభై...' ఓ పదిసార్లు అరిచేసరికి గొంతులోని బిడియమంతా పఠాపంచలై శబ్దం టపాసులా పేలుతూ వచ్చింది. జనం ఒక్కొక్కరూ నా బండి దగ్గరికి రావడం మొదలుపెట్టారు. నిజం చెప్పాలంటే వాళ్ల బళ్ల మీద కన్నా నా దగ్గరే పళ్లు పెద్దగా, తాజాగా ఉన్నాయి. పైగా నావి చుక్క అరటిపళ్లు. తీయగా ఉండే పళ్లు. 'చుక్కరటి పళ్లున్నోయ్... చుక్కరటి పళ్లూ...' అని అరిచేసరికి జనం గుమికూడారు. నాకు ధైర్యం పెరిగింది. పెరిగిన ధైర్యంతోపాటు గొంతూ పెరుగుతూ పోయింది. సాయంత్రానికి గొంతూ పోయింది, పళ్లూ అయిపోయాయి.

ఖాళీబండిని తోసుకుంటూ శివాలయం సెంటరు మీదుగా మళ్లీ గాంధీరోడ్డుకు వచ్చి, అక్కడి నుంచి నేరుగా ఆర్ట్స్ కాలేజి రోడ్డులో ఉండే అబ్బాస్ భాయ్ దగ్గరికి చేరి, బండిని అప్పగించి, పళ్లన్నీ అయిపోయాయని గర్వంగా చెప్పి, అతని డబ్బులు అతనికిచ్చి, నా కూలీ నేను తీసుకుని పెద్ద రాజ్యాన్ని జయించిన

ఆనందంతో గాల్లో తేలిపోతూ ఇంటికి చేరుకున్నాను. మామ నా హుశారును చూసి ఆనందపడ్డాడు. రాసుకు పోయిన నా గొంతును చూసి జాలిపడ్డాడు. మొత్తానికి, "పోనీలే... పనిలో కుదురుకోనుండావు," అని సంతృప్తి వ్యక్తం చేశాడు.

నానీమాకు నేను ఎదురుపడ్డం తగ్గిపోయింది. ఉదయానే నిద్రతోనే లేచి అరటిపళ్ల మండీ దగ్గరికి వెళ్తాను కదా... అట్నుంచటే బండి వేసి టిఫిన్, మధ్యాహ్నం భోజనం కూడా బయటే చేస్తున్నాను. రాత్రి పూట ఒక్కసారే నానీమాకు ఎదురుబడి, సలాం చెప్పి ఆమె చేతి వంట తింటున్నాను. నానీమా ముఖంలో అంతకుముందు ఉన్నంత చిరాకు ఇప్పుడు లేదు. కొంత తగ్గింది.

రోజులు హాయిగా గడుస్తుంటే నాకు దురాశ పుట్టింది. మండీలోంచి పెద్ద పెద్ద అరటిపళ్ల హస్తాలను ఏరి పక్కన పెట్టుకుని నా బండికి ఎక్కించుకోవడం మొదలుపెట్టాను. అప్పుడు డజన్ ఇరవైకి బదులు పాతిక్కయినా అమ్మొచ్చనేది ఆశ. నిజానికి మండీ మీద పళ్లను ఏరకూడదు. అయినా నా విషయంలో అబ్బాస్ భాయ్ ఎందుకో చూసీచూడనట్టు వదిలేశాడు.

నేను ఆ పనిచేసిన మొదటిరోజే ఘోరంగా దెబ్బ తిన్నాను. పళ్లు పెద్దవైనా డజన్ పాతిక అనేసరికి చాలా మంది వచ్చి అడిగి కొనకుండా వెనక్కి వెళ్లిపోతున్నారు. ఒకరిద్దరు కొంటుంటే డజన్‌మీద అదనంగా ఐదు రూపాయలు వస్తోంది అనుకున్నానే తప్ప పళ్లు మిగిలి పోతున్న సంగతి గమనించనేలేదు.

ఆరోజు ఎండ ఎక్కువుందో లేదా నాకే అలా అనిపిస్తోందో తెలీదు. మధ్యాహ్నం అవుతున్నా బండి మీద పళ్లు పెద్దగా కదల్లేదు. ఎండ దెబ్బకు అవి తాజాదనం కోల్పోయి నల్లగా మారుతున్నాయి. బండి కిందే జాలీలో ఉన్న పల్చటి బట్టను నీళ్లలో తడిపి పళ్లమీద కప్పాను.

పొద్దెక్కేకొద్దీ టెన్షన్ పెరిగింది. రేటు తగ్గించకపోతే అసలుకే ఎసరు వస్తుందని చివరికి అసలు ధరకు దిగొచ్చాను. ఇప్పుడు డజన్ ఇరవై అంటున్నా కొనే వాళ్లు లేరు. ఉదయమైతే పళ్లు తాజాగా ఉంటాయి కాబట్టి ఇరవై అంటే ఎగబడి కొనేవాళ్లు. ఇప్పుడు వెనుకా



ముందు ఆడుతున్నారు. 'ఎంత పొరపాటైంది?' మనసులోనే అనుకున్నాను. సాయంత్రం నాలుగు అవుతోందనగా బండిని శివాలయం సెంటర్ వైపు తోసుకుంటూ వచ్చాను.

ఇక్కడైతే కాస్త రద్దీ ఎక్కువగా ఉంటుంది, అమ్ముడవుతాయి అనుకున్నాను. ఒకరిద్దరు వచ్చి రెండు డజన్లు కొన్నారో లేదో ఎక్కడున్నారో పోలీసులు వచ్చి మీద పడిపోయారు. కడపలో ముఖ్యమంత్రి పర్యటన ఉందని ఇక్కడి నుంచి పెద్దపెద్దోళ్లంతా కార్లలో వెళుతున్నారని రోడ్ల పక్కన ఎవరూ ఉండకూడదని హుకుం జారీ చేశారు. తోపుడు బండ్ల వాళ్లకు వార్నింగ్ ఇచ్చారు. వినని వాళ్లకు అరిచి చెబుతున్నారు, కొందరిని బూతులు తిడుతున్నారు. గిరాకీలు వదులుకుని వెళ్లడానికి మన సొప్పక ఇంకా అక్కడే తాబేళ్ల మాదిరి అన్నీ భరిస్తూ తచ్చాడుతున్న వారి మీదికి లాఠీలు విసిరారు. ఇక ఆ దెబ్బకు ఎక్కడి వాళ్లు అక్కడ పారిపోక తప్పింది కాదు.

నేనూ బతుకు జీవుడా అనుకుంటూ ఇంచుమించు పరిగెడుతున్నంత వేగంగా బండిని నెట్టుకొట్టూ వచ్చి పక్కనే ఉన్న సందులో దూరాను. 'ఇదంతా నా నసీబ్

కాకపోతే ఈ పొద్దే ఇట్ట జరగలా...' అని తిట్టుకున్నాను. బండిమీద చూస్తే పళ్లన్నీ అలాగే ఉన్నాయి. ఇంకా ఆలస్యం చేస్తే ముప్పే. ధర మరింత తగ్గించక తప్పింది కాదు. 'డజన్ పదహైదే... పదైదే... చుక్క అరటిపళ్లూ...' అని ధర తగ్గించి అరిచేసరికి ఇళ్లలో ఉన్న ఆడోళ్లంతా బయటికొచ్చేశారు. తమ తాహతుకొద్దీ అరడజను, డజన్ అంటూ కొనేశారు. చివరికి బండిమీద గట్టిగా మూడు డజన్ల పళ్లు మిగిలాయి. అప్పటికే పొద్దు పూర్తిగా పోయింది.

బండి కొంత ఖాళీగా అనిపించేసరికి మనసు తేలికైంది. కానీ తక్కువ రేటుకు అమ్మినందుకు నష్టం వచ్చిందేమో అని బండిని ఒకచోట పక్కకు నెట్టుకుని ఆపి డబ్బు లెక్క పెట్టుకున్నాను. ఉదయం పాతిక్కి అమ్మి సంపాదించిన పై ఐదురూపాయలకు ఇప్పుడొచ్చిన నష్టం జతై సమానమైంది. ఇటు లాభమూ లేకుండా అటు నష్టమూ లేకుండా మొత్తానికి గండం గడిచింది.

ఉదయం నుంచి ఎండలో తిరిగి పూర్తిగా రంగు మారిన పళ్లను ఇంకెవరూ కొనరని నిర్ధారించుకున్నాక వాటిల్లోంచి తొలిసారిగా రెండు పళ్లు తిన్నాను. దారిలో చిన్నపిల్లలు, ముష్టివాళ్లు కనబడితే తలా రెండు ఇచ్చేశాను. ఇంకా ఒక డజన్ వరకు మిగిలి ఉంటే వాటిని ఇంటికి తీసుకెళ్దామని పొట్లం కట్టుకుని కవర్‌లో ఉంచుకున్నాను. ఖాళీ బండిని నేరుగా తీసుకెళ్లి భాయ్‌కి అప్పగించేశాను. ఆయనకివ్వాల్సిన డబ్బులిచ్చేసి నాకు రావాల్సిన కూలి తీసుకున్నాను. ఇంతటితో ఇవాళ్టి గండం తీరిందనుకున్నాను కానీ తీరలేదు.

ఇంటికొచ్చేసరికి ఊరి నుంచి అమ్మ వచ్చి ఉంది. నన్ను చూడగానే, "ఏంరా... ఏమైె పోయిండావురా... నెల దినాలైపోతాందాది... నువ్వు వూరి పక్కకు రాకండా! సచ్చినావా... బతికుండావా..." అని కొట్టినంత పని చేసింది.

నేను ఏం మాట్లాడకుండా వెళ్లి అమ్మను వాటేసుకున్నాను. అమ్మను చూసిన ఆనందం ఇంకా నా ముఖ మీ్మద మాయం కాకుండానే, నా చేతిలో ఉన్న అరటి పళ్లను చూసి నానీమా నిష్టూరపోయింది.

"సూడు నా బట్ట. యాపొద్దేగానీ యింటికి ఒక అరటిపండు త్యాలా. ఈ పొద్దు వాళ్లమ్మ వొచ్చిండాదని తెచ్చినాడు," అంది.

నేను షాకయ్యాను. "అయ్యో, అట్టకాదు నానీమా. యాపొద్దూ బండ్లోపళ్లు మిగల్లా. ఈ పొద్దే నా టయం బాగాలేక రోన్ని మిగిలినాయి, అందుకే తెచ్చినాను. అమ్మొచ్చాండాదని నాకు ముందుగా తెల్దు, అల్లా సాచ్చి," అన్నాను.

నానీమా వినలేదు. నేను సమర్థించుకోవడానికే అలా చెబుతున్నానని అనుకుంది. ఉత్త పుణ్యానికే ఇంత నింద పడ్డం నాకిష్టంలేదు. ఆమెకు అర్థమయ్యేట్టు వివరించి చెప్పేందుకు ప్రయత్నించాను. ఫలితం లేదు. పొద్దంతా పడ్డ కష్టం గురించి కూడా చెప్పుకుని ఏడ్చాను. అయినా ఆమె మారలేదు. నాకు బాధ ఇంకా పెరిగి పోయింది.

నా స్థితి చూసి అమ్మ కదిలిపోయింది. "పోనిలే నాయనా... వొదిలేయ్. నానీమా అంతే, నేను సిన్నప్పటి నుంచి సూచ్చాండా గదా. వొదిలేసేయ్..." అంది.

నేను ఊరుకుంటే బావుండు. అలా కాకుండా, "నాకు నానీమా అంటే ఇట్టం. ఎప్పుడు దగ్గరికెళ్లినా పరాయివాని మాదిరి సూచ్చాది. ఎప్పుడూ రొంజుకుంటా ఉంటాది, పొడిసినట్టు మాట్లాడతాది," అన్నాను కంప్లయింట్ చేస్తూ.

బిడ్డ అలా అంటే ఏ తల్లి అయితే మాత్రం ఊరుకుంటుంది. అమ్మ నానీమా మీదికి లేసుకుంది.

"నా బిడ్డకి దిక్కు ల్యాక నీ కాడికి వొచ్చాండాదా... ఏమన్నానా? ముసల్దానివి నీకెందుకింత పెడసరం. కిందామీదా నెర్సినా బుద్ది రాకంటే ఎట్టా? ఏం మాట్లాడాలో తెల్సి సావదా! నువ్వూ వొద్దు... నీ యిల్లూ వొద్దు, పోదాం పారా... సిన్నోడా," అంటూ ఆమెను తిడుతూనే నావైపు తిరిగి తొందరపెట్టింది.

నేను గతుక్కుమన్నాను. ఒకటి అనుకుంటే మరొకటైంది. ఇవ్వాళ పొద్దున్నుంచి ఇలాగే జరుగుతోంది. ఏం చేయాలో అర్థంకాలేదు. నా డిగ్రీ ఫీజుకు కావాల్సిన డబ్బులైతే నాకు సమకూరాయి. కాకపోతే ఇప్పటికిప్పుడు నేను రెడీ అయి వెళ్లిపోతే పాపం అబ్బాస్‌భాయ్‌కి ఒక మాటైనా చెప్పకుండా వెళ్లినట్టవుతుంది. ఏం చేయాలా...

అని ఆలోచిస్తుంటే మామ అమ్మతో అన్నాడు.

"ఏందిక్కా నువ్వు గూడా. అమ్మంటే ముసల్దయి పోయిండాది. మైండు పనిచేయడం ల్యా. నీకైమయిం దాది. మబ్బులో యాడికి పోవద్దుగానీ, లోపలికి రా... కూర్చో," అన్నాడు.

అమ్మ వినలేదు.

"ఈ కొంపకు ఎప్పుడొచ్చినా ప్రశాంతం ల్యా..." అని బొటబొటా ఏడ్చింది. ఆమె ఏడుపులో నాకు పుట్టింటిమీద ఎన్నాళ్లుగానో ఆమెకున్న అసంతృప్తి అంతా కనబడుతోంది. ఇక ఆమెను ఆపడం ఎవరి తరం కాదు అనిపించింది. దీనంతటికి కారణం నేనే అనే ఆలోచనకు నాకు మరింత బాధ కలిగింది. ఇప్పుడు నేను ఏమి కాస్తా కిక్కురుమన్నా ఇద్దరి మధ్యా చిక్కుపడిపోతాను. బ్యాగు సర్దుకోక మరో గత్యంతరం లేదు నాక్కూడా. మామ దారి వెంబడి ఎంత బతిమాలుతున్నా వినకుండా అమ్మ తన సంచితో వచ్చి బస్టాండులో మా ఊరికున్న ఆఖరి బస్సు ఎక్కి కూర్చుంది. అమ్మతోపాటు నాకూ బస్సెక్కి కూర్చోక తప్పలేదు.

❊

అయితే ఆ తర్వాత కూడా ఎన్నోసార్లు నేను ప్రొద్దుటూరు వెళ్లాను కానీ నానీమా మాత్రం నా మీదున్న తన అభిప్రాయాన్ని ఏరోజూ మార్చుకున్నట్టు కనిపించ లేదు. చివరికి ఆమె చనిపోయినప్పుడు కూడా కళ్లు మూసుకుని దీర్ఘ నిద్రలోనే నన్ను నిలదీస్తున్నట్టు ముఖం పెట్టింది ముసల్ది.

ఇన్నాళ్ల తర్వాత ఇప్పుడు ఆలోచిస్తే అనిపిస్తోంది కదా– "పళ్లను మిగిలిపోతే తెచ్చాను కానీ ఒక పండైనా ఆ పండు ముసలికోసం మిగిల్చుకుని ఎందుకు తీసుకు రాలేదా?" అని. ఆ ఇంట్లో ఉండి, ఆ ఇంట్లో తిని, నాకు కావాల్సిన డబ్బు సంపాదించుకుని చివరికి ఆమెమీదే నిందేసి వచ్చేశానే, ఆ చుక్క అరటిపండు మనసును ఎందుకు అర్థం చేసుకోలేకపోయానా అని ఒకటే వెలితి.



ఉత్తర అమెరికా తెలుగు సంఘము
TELUGU ASSOCIATION OF NORTH AMERICA

Our Youth are Our Heritage
Est. 1977
www.tana.org

TANA
MID ATLANTIC'S

90's Ladies Night

JAMMING

A NIGHT TO REMEMBER!

MID ATLANTIC
50
EVENT
Since 2025 July

- LIVE BAND
- DANCE
- 90's HITS



Nov. 21, 2026
Saturday
Save The Date

Location :
Griffith Hall, 1325 Pottstown Pike,
Glenmoore, PA 19343

DEEPTHI KOKA
TANA Mid-Atlantic Women's Coordinator

PHANI KANTHETI
TANA Mid-Atlantic RR



మనుషులొస్తారు!

కె. శివారెడ్డి

మనుషులు రావడమంటే శవప్రాయంగా వున్న
ప్రతీదీ సజీవం అవడం...
మనుషులకోసమే కదా మనం ఎదురుచూస్తోంది

మనుషులంటే మనుషులు కాదు...
సంజీవ పర్వతాలు.

ఇన్నాళ్ల నాగరికత రాళ్లనీ రప్పల్నీ
చెట్లనీ చేమల్నీ సంజీవ పర్వతాలుగా
తయారు చేయడానికే-

మనిషి లేకపోతే ఏముందిక్కడ!
ప్రపంచానికి సకల సౌందర్యం ఈ మనుషులే యిస్తారు
బంధాలన్నీ అపురూప సౌందర్యాలన్నీ
మనుషులే ఈ భూమికి తెస్తారు.

ఇన్నాళ్ల నాగరికత మనుషుల్ని
మనుషులుగా సంస్కరించడంలో
సమస్త ప్రాణి వలయాలన్నీ జలపాతాలన్నీ
గుండెల్లో దాచుకున్న సమస్త ప్రేమప్రపంచాలన్నీ
విడివిడిగా వున్నవాటిని
ఒక దగ్గరికి తేవడం

సమస్త ప్రాణిలోకాన్ని అప్రాణిలోకాన్ని
సప్రాణిగా సంచలన కేంద్రాలుగా మలచడానికే కదా-
ఎన్ని మార్పులొచ్చినా
మనిషిని మనిషిగా నిర్మించడానికే కదా-
నిన్నలేని అందాన్ని, చేతనని ఈ భూమండలానికి
ప్రసాదించడానికే
మనం కలం పట్టుకుని పొలాల్ని దున్నడానికి
సంసిద్ధులమై ప్రయాణిస్తున్నది.

మానవుడు గొప్పవాడు-
అనుకున్నది సాధించే దాకా నిద్రపోని
యోగి పుంగవుడు-
ఏదీ నాశనం చేయలేని ఒక పరిపూర్ణ చలన ప్రపంచాన్ని
నిర్మిస్తూ వస్తున్నాడు యుగాలుగా-

మానవుడికి ఎదురేముంది!?
చూపుడువేలుతో ఈ భూమండలం మీద
కొత్తపద్యాలు రాస్తాడు
కోరినవన్నీ సాధించే తపస్సుదేన్నో చేస్తూ వుంటాడు

రాళ్లురప్పల్ని సాలగ్రామాలుగా మార్చే
మంత్రశక్తి పరిపూర్ణంగా నిండివున్న మనుషులొస్తారు,
తప్పకుండా వస్తారు.

మనుషులకోసమే మనం, మనుషులుగా మారింది.
మనుషుల్ని తయారుచేస్తూ ఏదీ లొంగదీయలేని
మనుషుల్ని నిర్మించుకుంటూ మానవుడు వెళుతున్నాడు
ఎప్పట్లాగే -
సమస్త చరాచర ప్రపంచం
అతని సృజనశక్తికి అతని స్వాప్నిక ప్రపంచానికి
జేజేలు పలుకుతుంది

మనుషులు రావడమంటే పరిపూర్ణంగా జీవించడం
సమస్తమూ రాగమయమై పులకించడం
ఇళ్లు ఇళ్లుగా మారడం
భూమ్మీద మనుషులు మనుషులుగా మొలకెత్తడం-



శ్రీ అయ్యూరి & జుపతి

అతనొక్కడే?... 5 దశాబ్దాలు గడిచినా ఇప్పటికీ అతనే సూపర్‌స్టార్



ఐదు దశాబ్దాలు...
ఐదు తరాల హీరోలు...
చెక్కుచెదరని సూపర్ స్టార్ హవా.
75 ఏళ్ల వయసులోనూ కోలీవుడ్‌ను రూల్ చేస్తున్న రజనీకాంత్..
ఐదు తరాల పోటీని తట్టుకుని టాప్‌లో నిలిచిన తలైవా
ప్రత్యర్థులు మారారు...
రికార్డులు మారాయి...
కానీ రజనీ స్థానం మాత్రం మారలేదు

సినిమా ఇండస్ట్రీలో ఒక హీరో దశాబ్దం పాటు నంబర్ వన్‌గా కొనసాగడమే గొప్ప విషయం. అలాంటిది ఐదు దశాబ్దాలుగా తన స్టార్‌డమ్‌ను కాపాడుకుంటూ, ప్రతి తరంలోనూ కొత్త హీరోలతో పోటీపడి, చివరకు తనకంటూ ప్రత్యేకమైన స్థానాన్ని సృష్టించుకోవడం సాధారణ విషయం కాదు. సూపర్‌స్టార్ రజనీకాంత్ సాధించింది ఇదే. 75 ఏళ్ల వయసులోనూ కోలీవుడ్ బాక్సాఫీస్‌ను శాసిస్తూ, కొత్త తరం హీరోలకు గట్టి పోటీనిస్తూ, ప్రయాణంలో ఎదురైన ఒడిదొడుకుల్ని ఎదు

ర్కొంటూ, బాక్సాఫీస్ లెక్కల్ని సరిచేస్తూ, ఇప్పటికీ అంతే ఉత్సాహంతో దూసుకుపోతున్నాడు రజనీకాంత్. తమిళ సినిమా చరిత్రలో ఆల్ టైమ్ హిట్స్ సాధించిన చిత్రాల్లో ఆయన సినిమాలదే ఆధిపత్యం. అందుకే ఆయన ఒకే ఒక్కడు. వన్ అండ్ ఓన్లీ సూపర్‌స్టార్.

తమిళ చిత్ర పరిశ్రమలో అత్యధిక వసూళ్లు సాధించిన టాప్-5 సినిమాలను పరిశీలిస్తే నాలుగు రజనీకాంత్‌వే కావడం విశేషం. ఈ జాబితాలో తొలి స్థానంలో *జైలర్-2* నిలవగా... రెండో స్థానంలో *2.0* ఉంది. మూడో స్థానంలో విజయ్ నటించిన *లియో* ఉండగా.. నాలుగో స్థానంలో రజనీ *జైలర్*, ఐదో స్థానంలో ఆయన నటించిన *కూలీ* ఉన్నాయి. అంటే టాప్-5లో నాలుగు సినిమాలు తలైవావే. ఒకవైపు విజయ్, అజిత్, కమల్‌హాసన్ వంటి అగ్ర హీరోలు తమదైన మార్కెట్‌తో దూసుకుపోతుంటే... మరోవైపు రజనీకాంత్ తన సినిమాలతో బాక్సాఫీస్‌పై ఆధిపత్యం చాటుతున్నారు. ఈ రికార్డు వెనుక ఉన్న అసలు కథ ఐదు దశాబ్దాల ఆయన సినీ ప్రయాణంలో దాగుంది.

కమల్‌హాసన్‌తో మొదలైన పోటీ...

రజనీకాంత్ సినీ ప్రయాణం 1975లో అపూర్వ రాగంగళ్‌తో మొదలైంది. అప్పటికే కమల్‌హాసన్ నటుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. కె. బాలచందర్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాలో రజనీ చిన్న పాత్రలో కనిపించారు. అప్పటికి కమల్ స్టార్‌గా ఎదుగుతుంటే... రజనీ మాత్రం తనదైన గుర్తింపు కోసం ప్రయత్నిస్తున్నారు. అయితే ఆ చిన్న పాత్రతోనే ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించారు.

ఆ తర్వాత *మూండ్రు ముడిచు*, *అవర్గళ్*, *16 వయతినిలే* వంటి సినిమాల్లో కమల్, రజనీ కలిసి నటించారు. కొన్ని చిత్రాల్లో కమల్ హీరోగా ఉంటే... రజనీ ప్రతినాయకుడిగా కనిపించారు. ఇద్దరి మధ్య అప్పుడే ఒక ప్రత్యేకమైన వెండితెర పోటీ మొదలైంది. అయితే అది వ్యక్తిగత వైరం కాదు. ఒకే గురువు దగ్గర శిక్షణ పొందిన ఇద్దరు ప్రతిభావంతుల మధ్య ఆరోగ్యకరమైన పోటీ.



1980లలో ఇద్దరూ వేర్వేరు కథలు, పాత్రలతో తమ సత్తా చాటారు. కమల్ ప్రయోగాత్మక పాత్రలు, వైవిధ్యమైన కథలతో ముందుకు వెళ్తే... రజనీ మాస్ ఇమేజ్‌ను బలంగా నిర్మించుకున్నారు. ఒక దశలో ఇద్దరి సినిమాలు ఒకే రోజున విడుదలయ్యే పరిస్థితి కూడా ఉండేది. అయితే నిర్మాతలు, దర్శకులు తమ మార్కెట్ విలువను విడివిడిగా గుర్తించాలని ఇద్దరూ భావించారు. దీంతో కలిసి నటించడం తగ్గించి, వేర్వేరు మార్గాల్లో ప్రయాణించారు.

ఇక్కడే రజనీ కెరీర్‌లో ఒక కీలకమైన మార్పు కనిపిస్తుంది. కమల్‌తో పోలిస్తే తనకు ఉన్న మాస్ అప్పీల్‌ను ఆయన తన బలంగా మార్చుకోవాలని నిర్ణయించుకున్నారు. *బిల్లా*, *మురట్టు కాళై*, *మూండ్రు ముగమ్*, *నల్లవనుకు నల్లవన్* వంటి సినిమాలతో యాక్షన్ హీరోగా ఎదిగారు. స్టైల్, డైలాగ్ డెలివరీ, నడక, సిగరెట్ తిప్పే తీరు... ఇలా ప్రతి అంశాన్ని ఓ బ్రాండ్‌గా మార్చేశారు.

80లలో విజయ్‌కాంత్ నుంచి గట్టి పోటీ

1980ల కోలీవుడ్‌లో రజనీ, కమల్‌లకు మరో బలమైన పోటీదారు విజయకాంత్. అప్పట్లో తమిళ సినిమా మార్కెట్‌లో ఈ ముగ్గురి ప్రభావం చాలా ఎక్కువగా ఉండేది. విజయకాంత్ మాస్, యాక్షన్, దేశ భక్తి ప్రధానమైన కథలతో తనకంటూ భారీ అభిమాన గణాన్ని సంపాదించుకున్నారు. సట్టం ఒరు ఇరుట్టరై వంటి సినిమాలతో ఆయన మార్కెట్ బలపడింది.

మరోవైపు ప్రభు, కార్తీక్, సత్యరాజ్ వంటి హీరోలు కూడా తమదైన గుర్తింపును సంపాదించుకుంటున్నారు. ఇలాంటి పోటీ వాతావరణంలో రజనీకాంత్ తన సినిమాల ఎంపికలో ప్రత్యేకత చూపించారు. కేవలం యాక్షన్ సినిమాలకే పరిమితం కాకుండా, కుటుంబ కథలు, ఎమోషనల్ డ్రామాలు, కమర్షియల్ ఎంటర్ టైనర్లతోనూ ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.

మన్నన్, అన్నామలై, పాండియన్, ఉజైప్పాలి వంటి సినిమాలతో 90లలోకి అడుగుపెట్టే సమయానికి ఆయన స్టార్‌డమ్ మరో స్థాయికి చేరుకుంది. ముఖ్యంగా అన్నామలై రజనీ మాస్ ఇమేజ్‌ను మరింత బలపరిచింది. ఒక సాధారణ పాలవ్యాపారి తనను అవమానించిన వ్యక్తులపై ఎలా గెలుస్తాడనే కథలో ప్రేక్షకులు రజనీని విపరీతంగా ఆదరించారు.



90లలో పోటీని తట్టుకుని... 'బాషా'తో చరిత్ర

ఇక 90వ దశకం రజనీకాంత్ కెరీర్‌లో అత్యంత కీలకమైనది. ఈ సమయంలో కమల్‌హాసన్‌తోపాటు విజయకాంత్, శరత్‌కుమార్, అర్జున్ వంటి హీరోలు బలమైన పోటీ ఇచ్చారు. కొత్త కథలు, కొత్త తరహా యాక్షన్ సినిమాలతో కోలీవుడ్‌లో తమ మార్కెట్‌ను పెంచుకునే ప్రయత్నం చేశారు.

కానీ రజనీ మాత్రం తన స్టైల్‌ను మరో స్థాయికి తీసుకెళ్లారు. 1991లో వచ్చిన దళపతి ఆయన నటనలోని మరో కోణాన్ని చూపించింది. మణిరత్నం దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాలో సూర్య పాత్రతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఆ తర్వాత మన్నన్ వంటి విజయాలు ఆయన మార్కెట్‌ను మరింత పెంచాయి.



ఇవన్నీ ఒకెత్తు, 1995లో వచ్చిన బాషా మరో ఎత్తు. అది ఓ సంచలనం. మాణిక్‌బాషాగా రజనీ చూపించిన మాస్ స్వాగ్ అప్పట్లో యువతను ఊపేసింది. సాధారణ ఆటో డ్రైవర్‌గా కనిపించే వ్యక్తి వెనుక ఎంతటి భయంకరమైన గతం ఉందో తెలుసుకునే కథ ప్రేక్షకులకు విపరీతంగా నచ్చింది. ఈ సినిమా రజనీని కేవలం స్టార్‌గా కాకుండా ఒక మాస్ జనాల్లో దేవుడిగా నిలబెట్టింది.

అదే ఏడాది వచ్చిన ముత్తు కూడా భారీ విజయాన్ని అందుకుంది. జపాన్‌లో ఈ సినిమాకు లభించిన ఆదరణ రజనీ క్రేజ్‌ను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లింది. 1999లో వచ్చిన పడయప్ప మరోసారి బాక్సాఫీస్‌ను షేక్ చేసింది. నీలాంబరి పాత్రలో రమ్య కృష్ణ నటన, రజనీ స్క్రీన్ ప్రెజెన్స్ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అప్పటివరకు తమిళ సినిమా సాధించిన అత్యధిక వసూళ్ల రికార్డుల్లో ఈ చిత్రం కీలక స్థానాన్ని సంపాదించుకుంది.

ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే.. రజనీకి పోటీగా హీరోలు ఎదుగుతున్న ప్రతిసారీ ఆయన తన సినిమాల స్థాయిని పెంచుకుంటూ వెళ్లారు. మార్కెట్‌ను రెట్టింపు చేసుకుంటూ వెళ్లారు. కొత్తకొత్త విజయాలు అందించారు. ఒకవిధంగా చెప్పాలంటే తనకుతానే పోటీ అనిపించుకునేలా విజయాలు సాధించారు.

2000లలో యువ హీరోల దూకుడు... రజనీ కమ్ బ్యాక్

2000లలో తమిళ సినిమా మరో కొత్త దశలోకి ప్రవేశించింది. విజయ్, అజిత్, విక్రమ్, సూర్య వంటి హీరోలు వేగంగా ఎదిగారు. ముఖ్యంగా విజయ్, అజిత్‌ల మధ్య అభిమానుల పోటీ కోలీవుడ్‌లో కొత్త స్టార్ వార్‌కు తెరతీసింది. ఇద్దరి సినిమాల విడుదలలు అభిమానులకు పండుగలా మారాయి. మరోవైపు విక్రమ్ నటనతో, సూర్య విభిన్న కథలతో తమ మార్కెట్‌ను పెంచుకున్నారు.

ఈ సమయంలో రజనీ పనైపోయిందంటూ కామెంట్స్ కూడా వినిపించాయి. రజనీకి ప్రత్యామ్నాయంగా అజిత్ లేదా విజయ్‌ను చెప్పడం మొదలు పెట్టారు. సరిగ్గా అదే సమయంలో బాబా నిరాశపరిచింది. ఆ టైమ్‌లో ఆధ్యాత్మికతవైపు మళ్లిన రజనికాంత్, కొంతకాలం విరామం తర్వాత తిరిగొచ్చారు. అప్పటికే పరిస్థితులు బాగా మారిపోయాయి. కొత్త హీరోలు పాతుకుపోయారు. మార్కెట్ సమీకరణాలు మారిపోయాయి. ప్రేక్షకుల అభిరుచులూ మారాయి. రజనీకాంత్ రిటైర్మెంట్ తీసుకుంటే బెటర్ అన్నారంతా. ఇక్కడే



రజనీకాంత్ వ్యూహం మార్చారు. తన పాత ఇమేజ్ పైనే ఆధారపడకుండా కొత్త తరహా కథలకు ప్రాధాన్యత ఇచ్చారు.

2005లో వచ్చిన చంద్రముఖితో ఆయన తన పునరాగమనాన్ని బలంగా చాటారు. ఈ సినిమా అప్పట్లో భారీ వసూళ్లు సాధించి తమిళ సినిమా రికార్డులను తిరగరాసింది. ఆ తర్వాత 2007లో శంకర్ దర్శకత్వంలో వచ్చిన శివాజీ మరో సంచలనం. భారీ బడ్జెట్, సాంకేతిక హంగులు, రజనీ స్టైల్... అన్నీ కలిసి సినిమాను తిరుగులేని విజయంగా నిలబెట్టాయి.

2010లో వచ్చిన ఎంధిరన్ (రోబో)తో రజనీ తన మార్కెట్‌ను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లారు. చిట్టి రోబోగా ఆయన చేసిన నటన ప్రేక్షకులను ఆశ్చర్యపరిచింది. అప్పట్లో భారతీయ సినిమా నిర్మాణ వ్యయాలు, సాంకేతిక ప్రమాణాలపరంగా కూడా ఈ సినిమా ఒక పెద్ద మైలురాయిగా నిలిచింది. కాలానికి తగ్గట్టు, పోటీకి అనుగుణంగా, రజనీకాంత్ తననుతాను ఎలా మార్చుకున్నారు, ఆ వయసులో కూడా ఎలాంటి ప్రయోగాలు చేశారో చెప్పడానికి రోబో ఓ క్లాసిక్ ఉదాహరణ.



2010లలో రజనీ కొత్త ప్రయోగాలు

2010లలో కోలీవుడ్‌లో విజయ్, అజిత్ ఆధిపత్యం మరింత పెరిగింది. తుపాకి, కత్తి, మెర్సల్, సర్కార్ వంటి సినిమాలతో విజయ్ భారీ మార్కెట్‌ను సంపాదించుకున్నారు. అజిత్ మంగత, వీరం, వేదాళం, విశ్వాసం వంటి చిత్రాలతో తనకంటూ ప్రత్యేకమైన అభిమానగణాన్ని నిర్మించుకున్నారు. అదే సమయంలో సూర్య, విక్రమ్ కూడా తమదైన ప్రయోగాలతో ముందుకు వెళ్లారు. సూర్య గజనీతో, విక్రమ్ అన్నియన్ (అపరిచితుడు) చిత్రాలతో దుమ్ము దులిపారు.

ఈ హీరోలతో పోటీపడే క్రమంలో రజనీ మరో సారి తనను తాను కొత్తగా ఆవిష్కరించుకున్నారు. కబాలి, కాలా వంటి సినిమాలతో కొత్త తరహా దర్శకులకు అవకాశం ఇచ్చారు. ముఖ్యంగా పా. రంజిత్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రాలు రజనీ ఇమేజ్‌కు భిన్నమైన కోణాన్ని జోడించాయి. ఇవి బాక్సాఫీస్ రికార్డులు సృష్టించకపోయినా, రజనీకాంత్ మైండ్ సెట్‌ను పరిశ్రమకు చాటి చెప్పాయి.

2018లో వచ్చిన 2.0 ఆయన కెరీర్‌లో మరో భారీ మైలురాయి. శంకర్ దర్శకత్వంలో వచ్చిన ఈ సైన్స్ ఫిక్షన్ చిత్రం ప్రపంచవ్యాప్తంగా భారీ వసూళ్లు సాధించింది. ఈ సినిమాతో తమిళ చిత్ర పరిశ్రమ మార్కెట్ పరిధి మరింత విస్తరించింది. అయితే ఈ ప్రయాణంలో ప్రతి సినిమా విజయం సాధించలేదు. కోచడయాన్, లింగా, దర్బార్, అన్నాత్తే వంటి సినిమాలు పరాజయాలు చవిచూశాయి. కానీ రజనీ కెరీర్ ప్రత్యేకత ఏంటంటే... ఒక సినిమా ఫలితంతో ఆయన మార్కెట్ పూర్తిగా కుప్పకూలలేదు. తదుపరి సినిమాతో తిరిగి బలంగా నిలబడగలిగారు.

కొత్త తరం దర్శకులతో కొత్త ఇన్నింగ్స్

ఇటీవలి సంవత్సరాల్లో రజనీ తీసుకున్న మరో కీలక నిర్ణయం కొత్త తరం దర్శకులతో పనిచేయడం. సాధారణంగా అగ్ర హీరోలు తమకు అలవాటైన దర్శకులు, కథలకే ప్రాధాన్యత ఇస్తుంటారు. కానీ రజనీ మాత్రం కొత్త కథలకు తన ఇమేజ్‌ను జోడించడం మొదలుపెట్టారు.

పెట్టాతో కార్తీక్ సుబ్బరాజ్, జైలర్‌తో నెల్సన్ దిలీప్‌కుమార్, వేట్టయన్‌తో టి.జె. జ్ఞానవేల్, కూలీతో లోకేశ్ కనగరాజ్ వంటి దర్శకులతో పనిచేశారు. ఈ నిర్ణయం ఆయన కెరీర్‌కు కొత్త ఊపునిచ్చింది. ముఖ్యంగా 2023లో వచ్చిన జైలర్ బాక్సాఫీస్ వద్ద భారీ





విజయం సాధించింది. టైగర్ ముత్తువేల్ పాండియన్ పాత్రలో రజనీ చూపించిన స్టైల్, గంభీరత, కామెడీ టైమింగ్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సినిమా తర్వాత ఆయన మార్కెట్ మరో దశకు చేరుకుంది. ఆ తర్వాత కూలీతోనూ భారీ వసూళ్లను అందుకున్నారు. ఇప్పుడు జైలర్-2తో మరో సంచలనం. అత్యధిక వసూళ్లు సాధించిన తమిళ సినిమాగా జైలర్-2 నిలిచింది. 75 ఏళ్ల వయసులో రజనీకాంత్ సాధించిన ఘనత ఇది.

ఐదు తరాల హీరోలు వచ్చారు... రజనీ మాత్రం అలాగే ఉన్నారు

రజనీకాంత్ సినీ ప్రయాణాన్ని పరిశీలిస్తే ఒక ఆసక్తికరమైన విషయం కనిపిస్తుంది. ఆయన కెరీర్ ప్రారంభమైనప్పుడు కమల్‌హాసన్ అగ్రస్థానంలో ఉన్నారు. ఆ తర్వాత విజయకాంత్ వంటి హీరోలు పోటీ ఇచ్చారు. 90లలో కమల్, విజయకాంత్‌తో పాటు శరత్‌కుమార్, అర్జున్‌వంటి వారు మార్కెట్‌ను పంచుకున్నారు. 2000 లలో విజయ్, అజిత్, విక్రమ్, సూర్య వంటి కొత్త తరం హీరోలు దూసుకొచ్చారు. 2010లలో విజయ్-అజిత్ పోటీ మరింత తీవ్రమైంది. ఇప్పుడు ధనుష్, శివ కార్తికేయన్, వంటి హీరోలతో పాటు కొత్తతరం నటులు కూడా తమ మార్కెట్‌ను విస్తరించుకుంటున్నారు.

ఇన్ని తరాల పోటీని చూసిన రజనీ మాత్రం తన ప్రత్యేకతను నిలబెట్టుకున్నారు. ఆయన పోటీని కేవలం కలెక్షన్లతో మాత్రమే చూడలేదు. తన స్క్రీన్ ప్రెజెన్స్, పాత్రల ఎంపిక, దర్శకులతో కలిసి పనిచేసే విధానం, అభిమానులతో ఉన్న అనుబంధంద్వారా తన మార్కెట్‌ను కాపాడుకున్నారు. ఇప్పటికీ ఆయన సినిమా విడుదలవుతుందంటే తమిళనాడులోనే కాదు... తెలుగు రాష్ట్రాలు, కర్ణాటక, కేరళ, విదేశాల్లోనూ భారీ ఆసక్తి కనిపిస్తుంది. ప్రతి తరంతో ఆయన అనుసంధానమయ్యారు. ఒకప్పుడు బాషా చూసి అభిమానులైన ప్రేక్షకుల పిల్లలు ఇప్పుడు జైలర్ 2ను చూస్తున్నారు. ఇలా 3-4 తరాల ప్రేక్షకులతో ఆయనకు అనుబంధం ఏర్పడింది. ఇది కేవలం ఒక స్టార్ విజయగాథ కాదు. తరాలు మారినా, హీరోల మధ్య పోటీ పెరిగినా, తన మార్కెట్‌ను నిలబెట్టుకున్న ఒక సూపర్‌స్టార్ ప్రభంజనం.

అందుకే అప్పటికీ... ఇప్పటికీ... ఎప్పటికీ నంబర్ వన్ స్టార్ రజనీకాంత్.



ఉత్తర అమెరికా తెలుగు సంఘము
Telugu Association of North America

A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID: 36-3060732

TANA Member Benefits







Car Rentals

Enterprise and National Car Rental
Account # OSMBAQT| Discount upto 10% |Prioirty car rental

Budget Car Rental: CDP# V124932 | Discount upto 30% | Unlimited mileage | Free Add on Driver

Avis Car Rental: CDP# T326011 | Discount upto 30% | Unlimited mileage | Free Add on Driver

Dollar Car Rental: CDP# 3075644 | Discount 7% off Base rates | Free Additional Driver | Unlimited Mileage

Thrifty Car Rental: CDP# 3075647 | Discount 7% off Base rates | Free Additional Driver | Unlimited Mileage

Hotel and Hospitality

Hyatt Group: Corporate Code 225686 | 15% Discount on all participating Hyatt Group Hotels
Enter you're the corporate code under Special Rates-Corporate or Group code.

IHG Group: Corporate Code 787101128 | 7% Discount on all participating IHG Hotels

Choice Group: Corporate Code 00746710 5% Discount on all participating Choice Hotels Group

Residential Services

Sherwin Williams:
Corporate Account# 7901-4243-4
Upto 60% off

Mattress Firm: Corporate Account#13081634
Upto 65% off
Please reach out to Ashok Kolla to place order

Automobile

Discount Tires: Corporate Account 63928
10% Discount on All tires
Price match guaranteed.

Mavis Tires: Corporate Account 12956
15% Discount on Tires, Brakes & Other Services | Price match guaranteed.

Jiffy Lube: Corporate Account 13081634
15% off oil changes

Valvoline: Corporate Account P4083246
15% off oil changes, and car services | Tax Exempt

Take 5: Corporate Account 172285
25% off on all services | Extra 5% off before 9 AM and afer 5PM
Additional 5% off Ancillary Items

NAPA Autoparts: Corporate Account 18776
Upto 30% off car parts and accessories
Tax Exempt